Estd 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. H 92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రు | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, | 14-00 |
| 3 నెలలకు | ,, | 7-00 |
| విడిగా కాపీ | 7 | పైసలు |
| ఆదివారం సంచిక | 10 | ,, |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 37 • హైదరాబాదు 8 ఫిబ్రవరి, 1965 సోమవారం • 4 పేజీలు 7 పైసలు

## ప్లెబిసైట్ ప్రతిపాదన అసంగతం, అననుసరణీయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7; కొందరు భారత దేశాంతర్భాగంగా తమ ప్రాంతాన్ని ఉంచదలుస్తున్నారో లేదో నిష్పాక్షిక పర్యవేక్షణలో ప్లెబిసైట్ ద్వారా తేల్చాలన్న ప్రతిపాదన అసంగతము, అననుసరణీయమూనని అధికార వర్గాలవారు నేడన్నారు. భారత యూనియన్‌లోని ఒకభాగం అభిలాషల్ని గురించి ప్లెబిసైట్‌ని చూపడమనే సిద్ధాంతాన్ని రాజ్యాంగం గుర్తించనే గుర్తించదని వారు వివరించారు. వివరించారు. రాజ్యాంగ బద్ధమైన పరిధిలోనే చర్చలు సాగుతాయని మునుపెన్నోసార్లు స్పష్టపరుపబడినట్లు వీరు తెలుపుతున్నారు.

# ఢిల్లీ ప్రాంతములోకి హంతకుల పరారీ?

## అంతర్ రాష్ట్రకూపీ ప్రారంభం: 3 గురి నిర్బంధం

## కైరాన్ హంతకుల ఆచూకీ తెలిపినవారికి 50 వేలు బహుమతి

### పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ ప్రకటన: కైరాన్ కుటుంబసభ్యులందరిపై సాగుతున్న కేసుల విచారణలు తాత్కాలికంగా నిలుపుదల

సోన్‌పేట, ఫిబ్రవరి 7.

ప్రతాప్‌సింగ్ కైరాన్ హత్యకు పాల్పడిన వారిని పట్టుకోడానికయి ఈవేళ మరికొంతమంది ఉన్నత పోలీసు అధికారులు, అపరాధపరిశోధకులు, నియోగింపబడ్డారు. ఈరాత్రివరకూ ముగ్గురిని అరెస్టుచేశారు, మరి ముగ్గుర్ని పరిశీలనకై ఉంచారు. పంజాబు, ఢిల్లీ, యు.పి. రాజస్థాన్ ప్రదేశాల్లోకూడా దర్యాప్తు విస్తరించబడింది. హత్య స్థలంనుండి కొన్ని మైళ్లదూరమువరకూ కనిపించిన అడుగుల గుర్తులను బట్టి హంతకులు ఢిల్లీ యూనియన్ ప్రాంతంలోకి ప్రవేశించి ఉండవచ్చునని అనుమానించబడుతున్నది.

వేలిగుర్తులకు అడుగుల గుర్తుల్ పరిశీలనకు రావించబడిన నిపుణులు కూడా పనిచేస్తున్నారు. నిన్న కైరాన్ వారును అపకారికి ఎర్రజంగా ఇచ్చి అనుమానితులనియోగించబడిన న్యాయగుర్తులతో నేడు అటువంటి విధంగానే ప్రయోగం చేయించి పోలీసు అధికారులు పరిశీలనలు సాగించారు. ఈ హత్యకయి చాలా జాగ్రత్తగా పన్నుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. పంజాబు ప్రభుత్వం అత్యంత ఉన్నత అధికారుల బృందాన్ని ప్రత్యేకంగా హంతకుల కూపీ తీయడానికే నియోగించింది.

నేడు పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్, హోంమంత్రి శ్రీ దర్బారీ సింగ్‌లు ప్రధాని శ్రీ శాస్త్రిని, హోంమంత్రి శ్రీ నందాను కలిశారు.

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను హత్యచేసిన వారిని పట్టుకోడానికి అనువయిన ఆచూకీలు తెలిపినవారికి రు. 50 వేలు బహుమానాన్ని ఈవేళ పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ ప్రకటించారు.

నేడు సోన్‌పేట అనుపత్రికలో శ్రీ రాంకిషన్ ఈ ప్రకటన చేశారు. కైరాన్ కుటుంబసభ్యులందరికీ పూర్తి రక్షణ కల్పించబడుతున్నది. పంజాబులోని వివిధ వ్యాయస్థానాల్లో కైరాన్ కుటుంబసభ్యుల పైగల కేసుల విచారణలన్నిటినీ నిలుపుదల చేయాల్సిందిగా తాను ఆదేశించానని శ్రీ రాంకిషన్ చెప్పడంజరుగుతుంది.

### కైరాన్ పౌరాణిక కాయం స్వగ్రామానికి తరలింపు

హంతకుల తుపాకీగుండ్లకు గురియై నిన్నటిదినం ప్రాణాలు కోల్పోయిన పంజాబు మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్ పౌరాణికకాయం, సోన్‌పేట హాస్పిటల్ నుండి ఈరోజు ఒక ప్రత్యేక అంబులెన్స్ కారులో అమృత్‌సర్ జిల్లాలో ఉన్నటువంటి కైరాన్ గ్రామానికి కొనిపోబడింది. శవపేటికైరాన్ పరిమణి ఇతర బంధువులు ఉన్నారు. కైరాను గ్రామం ప్రతాప్ సింగ్ కైరాన్ స్వగ్రామం.

మధ్యాహ్నం 2-30 గంటలకు శవపరీక్ష అనంతరం ఈ పౌరాణికకాయం ఉన్నతిగుండి బయటికి తేబడినది. ఆ సందర్భంగా అనువదివద్ద గుమిగూడిన 6 వేలమందితో హర్షధ్వనులు చేశారు. అంత్యక్రియలు రేపు జరుగనున్నవి. శవంపై పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలుంచారు.

మృతవీరునికి చివరిసారిగా శ్రద్ధాంజలి సమర్పించుకునే అవకాశం ప్రజలకు కల్పించేందుకు వీలుగా అంబులెన్స్ కారు మార్గమధ్యలో అక్కడక్కడ ఆగుతూ పోతుంది.

పంజాబు మాజీ ముఖ్యమంత్రితో పాటు హత్యకావింపబడిన మరిముగ్గురు శవాలు సోన్‌పేట ఆస్పత్రిలో వైద్యులచే పరీక్షించబడ్డాయి. కైరాన్‌ను 2 సార్లు కాల్చారనీ, అలాగే జిల్లేవ కపూర్‌సుకూడా రెండుసార్లు కాల్చారని శవపరీక్షలో తేలింది.

## శ్రీ గుప్తా, త్రిపాఠీలకు గట్టి రక్షణ

### యు.పి. ప్రభుత్వ నిర్ణయం

లక్నో, ఫిబ్రవరి 7

ఉత్తరప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కమలాపతి త్రిపాఠీకి గట్టి రక్షణ చర్యలు కలుపించాలని రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది.

కైరాన్ హత్యవార్త తెలిసిన కొద్దిసేపటికే యు.పి. ప్రభుత్వము ఈ నిర్ణయము తీసుకున్నది. ఈ మేరకు రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖ నుండి పోలీసు అధికారులకు తగు ఆదేశాలు జారీచేయబడినవి.

## శ్రీ స్వరణ్ సింగ్‌తో నేపాల్ విదేశాంగమంత్రి చర్చలు

### సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఆహ్వానంపై నేపాల్ మంత్రిమండలి ఉపాధ్యక్షుడూ, విదేశాంగ మంత్రి అయిన శ్రీ కీర్తి నిధి బిష్టే జనవరి 25 నుంచి ఫిబ్రవరి 7 వ తేదీవరకూ భారత దేశంలో పర్యటించారు. న్యూఢిల్లీలో కొంతకాలము గడిపి, నేపాలులోని భారత రాయబారి, నేపాల్ ప్రభుత్వోద్యోగులు వెంటరాగా ఆయన అభివృద్ధి కృషి జరుగుతున్న కొన్ని ప్రాజెక్టులనూ, పారిశ్రామిక సంస్థలనూ, యితర ముఖ్య స్థలాలనూ దర్శించారు.

న్యూఢిల్లీలో జనవరి 24 న ఆయన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను తిలకించారు. రాష్ట్రపతి ఆయనకు స్వాగతం తెప్పారు. ప్రధాన మంత్రి, రక్షణ యాంగ మంత్రి, వాణిజ్యమంత్రులతో చర్చలు జరిపారు

నేపాలు విదేశాంగ మంత్రి, భారత విదేశాంగ మంత్రుల మధ్య ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన అనేక ముఖ్య విషయాలపై చర్చలు జరిగాయి. వర్తమాన అంతర్జాతీయ పరిస్థితి, నేపాలు భారత దేశాలపై దాని ప్రభావం, ప్రపంచ శాంతి సంరక్షణ చర్యలూ, ఆసియా, ఆగ్నేయాసియా దేశాలలోని సంఘటనలూ, మొదలైన అంశాలపై సుహృద్భావ వాతావరణములో చర్చలు కొనసాగాయి.

### నేపాల్ దేశానికి భారతసహాయం

నేపాలు అవసరం జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలూ, భారత దేశం నేపాలుకు కల్పిస్తున్న ఆర్థిక సాంకేతిక, సహకారం మొదలైన విషయాలు కూడ ఆ చర్చలలో వచ్చాయి. కర్నాలి హైడెల్ ప్రాజెక్టు మరి తము దుకు సాగడానికి భారత దేశ సహాయ సహకారాలు కావాలని నేపాలు విదేశాంగ మంత్రి కోరారు. నేపాలులో కొత్తగా నెలకొల్పిన పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకులు భారత దేశానికి యథేచ్ఛగా సరఫరా కావాలని కూడ ఆయన అన్నారు.

వీలైనన్ని మార్గాల్లో నేపాలుకు సహాయ సహకారాలు అందజేయడమే భారత ప్రభుత్వం యొక్క కాంక్షనని భారత విదేశాంగ మంత్రి తిరిగి హామీ యిచ్చారు. కర్నాలీ ప్రాజెక్టు ముందు నడక విషయంలో ఉభయ దేశాలూ ఏ మేరకు సహాయ చేయాలో, తరువాతలో ఉభయదేశాల ప్రతినిధులూ చర్చించాలని ఇరువురూ అంగీకరించారు. ఉమ్మడి ప్రయోజనాలు కలిగించే సహజ సంపద వినియోగం విషయంలో ఉభయ పక్షాలు సమష్టిగా చర్చించాలని భారత విదేశాంగ మంత్రి సూచించారు.

### భారత్ - నేపాల్ స్నేహసంబంధాలు

నేపాలు, భారత దేశాల మధ్య గల సుదీర్ఘ స్నేహ సంబంధాలను గురించి ప్రస్తావించి ఈ చారిత్రక అనుబంధాలను మరింత పటిష్టం చేసుకోడానికి నేపాలు రాజ ప్రభుత్వం ప్రజలూ దృఢ సంకల్పంలో వున్నారని నేపాలు విదేశాంగ మంత్రి అన్నారు. భారత ప్రజల యొక్క, ప్రభుత్వము యొక్క ప్రేమాదరణలను భారత విదేశాంగ మంత్రి మరొకమారు తెలియచేసి, నేపాలు, సంక్షేమ, సౌభాగ్యాల పట్ల భారతదేశానికి నిరంతరమైన ప్రేమాదరాలున్నాయన్నారు. నేపాలు విదేశాంగ మంత్రి భారత దేశానికి వచ్చినందుకు చాలా సంతోషంగా వున్నదనీ, యితర నేపాలీ ప్రముఖులు కూడ భారతదేశంలో పర్యటించి ఉభయ దేశాల ప్రజల మధ్యగల స్నేహసంబంధాలను మరిత పటిష్టం చేయాలనీ భారత విదేశాంగ మంత్రి సూచించారు.

## నెలకు 10 వేల టైంపీసుల తయ్యారీ

### సనత్‌నగర్‌లో "సిఫ్కో" కర్మాగారానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

నెలకు 10 వేల టైంపీసుల్ని తయారు చేయగల కర్మాగారం ఒకటి సనత్‌నగరు పారిశ్రామిక క్షేత్రంలో స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, భారతదేశాల సంయుక్తాధ్వర్యాన పనిప్రారంభించింది.

మూడేళ్ళక్రితం ఈ కర్మాగారానికి శంకుస్థాపన జరిపించిన ఫెడర్లూజా కంపెనీ అధ్యక్షుడు డా॥ హెన్రీ ఎ. ఫేవర్ లాంఛనప్రాయంగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కర్మాగారాన్ని నిర్వహించే కంపెనీ పేరు "సిఫ్కో". సిఫ్కో కంపెనీ అధ్యక్షుడు శ్రీ పి.సి. దేశాయి మాట్లాడుతూ విదేశాల నుండి తెప్పించిన ముడిపదార్థములతో 85 శాతం పరికరాలు ఇక్కడే తయారుచేయబడి టైంపీసులు ఉత్పత్తి అవుతాయనీ త్వరలోనే వాడబడే పరికరాల స్థానిక ఉత్పత్తి 95 శాతానికి పెరుగుతుందనీ చెప్పారు.

అత్యవసర కార్యనిమిత్తం ఈ కర్మాగార ప్రారంభోత్సవానికి హాజరు కాలేకపోయిన ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి బదులు కార్మికసమాచారశాఖ మంత్రి శ్రీ వి. విగురుమూర్తి హాజరైనారు. అతిరాస్యత పెరుగుతున్న ఈ యుగంలో గడియారాలు దినమూడు పెరుగుతుందంటూ ఆయన త్వరలోనే ఫెడర్లూజా కంపెనీ కూడా ఒక గడియారాల ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. పరిశ్రమలు ఎక్కువగా ఉన్న కలకత్తా, బొంబాయి నగరాలపరిస్థితివల్ల ఇకనైనా పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను వినియోగించుకోవాలని శ్రీ గురుమూర్తి ప్రస్తావించారు.

సిఫ్కో మేనేజింగ్ డైరెక్టరు ఫ్రెడరిక్ ఎ. ఫేవర్ సందేశాలు చదివారు, కంపెనీ ఉపాధ్యక్షుడు శ్రీ అమీన్ డి. ఎ. మనస్వి ధన్యవాదాలర్పించారు.

ఈ సభలో ఎక్కువ భాగం పనివారు-ముఖ్యంగా చాలామంది బాలికలే - స్థానికంగా గైకొనబడిన వారే.

ఈ కర్మాగారాన్ని ప్రారంభించవలసి ఉన్న కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య బర్మా అధ్యక్షుని పిలుపు ఉండిపోవలసి వచ్చినందున రాలేదు.

## సాధువుల వేషాలలో తిరుగుతున్న పాక్ దొంగల పెట్టివేత

### బౌరంగాబాదులో 10 మంది నిర్బంధం

బౌరంగాబాద్, ఫిబ్రవరి 7

హైదరాబాద్ సిద్ (పాకిస్తాన్) నుండి వచ్చిన దొంగలముఠా వారు సాధువుల వేషాలలో సంచరిస్తూ దొంగతనాలు చేస్తున్న ఉదంతం యిక్కడ బైటపడింది.

బౌరంగాబాద్, గార్‌గామ్ పోలీసులు సంయుక్తముగా గైకొన్న చర్యల ఫలితంగా ఒక ముఠానుండి 31 వేల రూపాయలు పట్టుపడినట్టు పోలీసు అధికారుల ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఈ సందర్భంలో 12 మందిని అరెస్టు చేశారు.

## విజయవాడ పట్టణంలో "ఆటోమేటిక్" టెలిఫోన్ సౌకర్యం

విజయవాడ, ఫిబ్రవరి 7

వచ్చేసంవత్సరం ఫిబ్రవరినెల నుండి విజయవాడలో ఆటోమెటిక్ టెలిఫోన్ ఎక్స్చేంజి పని చేయగలదని తెలుస్తున్నది. యిప్పుడు విజయవాడలో ఆటోమెటిక్ డైలింగ్ పద్ధతి లేదు.

ఈ పట్టణములో 4 వేల టెలిఫోనులు ప్రస్తుతం పనిలో వున్నవి. త్వరలో మరొక వెయ్యి కొత్త టెలిఫోనులు నెలకొల్పబడనున్నవి.

## యుద్ధాతధంగా టీచర్ల నియోజక వర్గాలు

### యూనివర్సిటీలు, కాలేజీల అధ్యాపక సంఘాల సమాఖ్య ద్వితీయ సమ్మేళనం అభ్యర్థన

ఆగ్రా, ఫిబ్రవరి 7

ఉపాధ్యాయ నియోజక వర్గాలను శాసనమండలులో రద్దుపరచాలన్న ప్రయత్నాన్ని నిరోధించాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూయూనివర్సిటీలు, కళాశాలల అధ్యాపక సంఘాల సమాఖ్య నేడు తీర్మానించింది.

ఈ సమాఖ్య రెండవ అఖిల భారత సమ్మేళనం నేడిక్కడ ముగిసింది. ఫీజు విప్పులు, హాఫ్ ఫీజు విప్పులను ఎక్కువ చేయాలని కూడా ఈసమాఖ్య కోరింది.

అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ నుండి వచ్చిన విద్యావేత్తల బృందం సభ్యుడు డా॥ రెడ్నాల్డు తెల్ ఈ సమ్మేళనంలో ప్రసంగిస్తూ భారతదేశంలో అనుసరించబడుతున్న విద్యావిధానం సామాజికావసరాలకు దూరంగా ఉన్నదని విమర్శించాడు. ఈ విద్యావిధానంలో పరీక్షలకు ప్రాముఖ్య ఇస్తూ ఉన్నందున విద్యార్థులు డిగ్రీలు సంపాదించుకోడానికే తాపత్రయపడుతున్నారుగాని విజ్ఞానార్జనకు అభిలాష చూపజాలక పోతున్నారని ఆయన అన్నాడు.

## నెరవేరని సంకల్పం

బరోడా ఫిబ్రవరి 7

ఒకసారి "యోగి"గా మారవలెనని సంకల్పించుకున్న దేశీయోగి శాంతి శ్రీ గుల్జారీలాల్ నందా స్వామీయన్ను పురుషోత్తమదాసు లోతంవల్ల ఆ ఉద్దేశ్యాన్ని విరమించుకున్నారు.

స్వామీజీ శతమ వార్షికజయంతి సభలో ప్రసంగిస్తూ, నిన్న ఈ విషయాన్ని శ్రీ నందాయే వెల్లడించారు.

## ఫిన్లెండు అధ్యక్షుని భారత పర్యటన

### ఈనెల 18 నుండి పదినాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఫిన్లెండు ప్రెసిడెంటు డా॥ ఉర్హో కేకొనెన్ ఫిబ్రవరి 12 న రాజధానీనగరం ఢిల్లీకి రానున్నాడు. ఫిన్లెండు అధ్యక్షుడు ఒక ఆసియా దేశానికి రావడమే ఇది తొలిసారి.

ఫిన్లెండు అధ్యక్షుడుఅలీనరాజ్యాల పట్లచూపుతున్న శ్రద్ధాసక్తుల దృష్ట్యా ఆయన రాకకు ప్రాధాన్యం ఉంది. ఫిన్లెండు దేశం కూడా అలీన విధానాన్నే అనుసరిస్తున్నది.

డా॥ కేకొనెన్ మన దేశంలో 10 దినాలు పర్యటిస్తారు. ఢిల్లీలో మూడుదినాలు గడిపిన అనంతరం ఆయన ఆగ్రా, మద్రాసు, బెంగుళూరు పట్టణాలను కూడా సందర్శిస్తాడు.

## నాంపల్లి స్టేషన్‌లో 140 తులాల విదేశీ బంగారం పట్టుబడి

హైదరాబాద్, ఫిబ్ర 7

నాంపల్లి రైల్వేస్టేషన్‌లో ఒక ప్రయాణికుని వద్దనుండి 140 తులాల విదేశీ బంగారాన్ని కేంద్ర ఎక్సయిజు శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఇలాగే జనవరి 2న కూడా ఒక ప్రయాణికుని వద్ద నాంపల్లి స్టేషన్‌లోనే 200 తులాల విదేశీ బంగారం పట్టుకోబడి ది.

## జస్టిస్ శ్రీ కె. ఉమా మహేశ్వరం మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 7

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ కె. ఉమామహేశ్వరం స్వల్ప అస్వస్థతతో నేటి సాయంత్రం మృతి చెందారు.

శ్రీ ఉమామహేశ్వరం గుండెపోటు రాగా గత రాత్రి ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడ్డారు. నేటిసాయంత్రం 4 గంటల సమయన కన్నుమూశారు. ఆయనవయస్సు 62.

శ్రీ ఉమామహేశ్వరం మద్రాసులో 1925లో అడ్వొకేట్‌గా చేరారు. 1958 లో మద్రాసు హైకోర్టులోనే న్యాయమూర్తిగానియమింపబడ్డారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం ఆయన 1956లో హైదరాబాదుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా వచ్చారు.

# ఉత్తర వీట్నాంపై అమెరికా ప్రతీకారం

## వీట్‌కాంగ్‌దళాల దాడి సంఘటనకు జవాబుగా "సైనిక చర్య" జరిపారట

సైగాన్, ఫిబ్రవరి 7

దక్షిణ వీట్నాంలో ఉన్న అమెరికా సైనిక కేంద్ర స్థానం పైన, విమానస్థావరంపైన కమ్యూనిస్టు వీట్‌కాంగ్ దళాలు దాడి జరిపి కనీసం ఏడుగురు అమెరికన్ సైనికుల్ని హతమార్చి 10 మందిని గాయపరిచిన చర్యకు ప్రతీకారంగా ఈవేళ ఉత్తరవీట్నాంపై "సైనికచర్య" గయికొన్నట్లు దక్షిణవీట్నాం ప్రభుత్వము, అమెరికా దౌత్య కార్యాలయమూ సంయుక్తంగా వెల్లడించిన ప్రకటనలో పేర్కొనబడింది.

ఇంతకన్న వివరాలేమీ ఆ ప్రకటనలోలేవు. దక్షిణ వీట్నాం ప్రధాని కోసిగిన్ పెకింగ్ మీదుగా ఉత్తరవీట్నాం రాజధాని హనోయేచేరి ఉన్నాడు. అతడు ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ ఉత్తర వీట్నాంపై దాడి జరిగితే దక్షిణ సాయంగా నిలుస్తుందని ప్రకటించడమేకాక ఉత్తరవీట్నాంపై అమెరికా యుద్ధ చర్యల్ని తీసుకుంటున్నదుకు పెచ్చరించాడు కూడా. దక్షిణ వీట్నాంనుండి తన దళాల్ని ఉపసంహరించుకొని అమెరికా దక్షిణవీట్నాం ప్రజలే తమ అంతర్జాతీయ సమస్యల్ని పరిష్కరించుకొనేందుకు అవకాశం కల్పించాలని కూడా కోసిగిన్ అన్నాడు.

సైగాన్‌కు ఆగ్నేయంగా 240 మైళ్ళ దూరాన గల ప్లేకూ అనుకోట ఉన్న అమెరికన్ స్థావరంపై వీట్‌కాంగ్ దళాలు దాడిచేసి 7గురు అమెరికన్లను చంపి 104 మందిని గాయపరిచినట్లు తొలుత వెల్లడిఅయింది.

దక్షిణవీట్నాంలోకి ప్రవేశించడానికి అనువైనస్థావరాలుగాశిక్షణం పొందాలుగా వీట్‌కాంగ్ దళాలు వాడుతున్న దక్షిణ సరిహద్దు స్థావరాలపై దాడి జరుపడానికి ఉత్తర్వులివ్వబడినట్లు వాషింగ్‌టన్‌లో వైట్‌హౌస్ ప్రకటన కూడా వెల్వడింది.

### నాల్గుజెట్లకూల్చివేత

ఈవేళ ఉత్తర వీట్నాంపై అమెరికా జరిపిన సైనిక చర్య సందర్భంగా వాల్గు అమెరికన్ జెట్ విమానాల్ని కూల్చివేసినట్లు ఉత్తరవీట్నాం వార్తా సంస్థ ప్రకటించింది. అమెరికన్ విమానాలు డాంగుహోయ్ అను రాష్ట్ర రాజధాని పరిసరాల్లో 20 నిమిషాల పాటు బాంబులు వేశాయట, జెట్ విమానాల కూల్చివేతవార్తను వాషింగ్‌టన్ అధికార వర్గాలవారు అంగీకరించలేదు. దక్షిణ వీట్నాంలోని అమెరికన్ కుటుంబాలను నెమ్మదిగా వాపసు రావలసిందని పెంటాగాన్ జాన్సన్ ఉత్తర్వు చేసినట్లు ఈరాత్రి ప్రకటించబడింది.

పూర్తివిమాన బలాన్ని దక్షిణవీట్నాంకు పంపాలనీ అవసరమైతే మరింత బలగం పంపబడుతుందనీ కూడా పెంటాగాన్ ప్రకటించాడు.

అమెరికా ప్రతీకారచర్యను పూర్తి కమ్యూనిస్టు దురాక్రమణగా పరిగణిస్తున్నామని ఉత్తరవీట్నాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

వీట్‌కాంగ్ గెరిల్లాలు దక్షిణ వీట్నాం మధ్య ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై దాడిచేసి పెట్రోలు కేంద్రాలను తగులపెట్టారనీ అనుమానములో బాంబులు వేశారనీ చెప్పబడుతున్నది. ఈ చర్యలో 80 మంది గెరిల్లాలుకూడా నశించారట.

## తేరళలో 853 నామినేషన్‌లు

త్రివేంద్రం, ఫిబ్ర 7

కేరళ శాసనసభకుగల 133 స్థానాలకు జరుగనున్న మధ్యాంతర ఎన్నికలలో పోటీకై 853 మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఈ రాత్రికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

ఈ నామినేషన్ పత్రాలలో 41 మంది కమ్యూనిస్టు డిటెన్యూల నామినేషన్‌లు కూడా ఉన్నాయి.

నామినేషనులు నిన్ననే దాఖలైనాయి. పరిశీలన రేపు జరుగుతుంది. ఫిబ్రవరి 11 వ తేదీ ఉపసంహరణలకు గడువు తేదీ.

## రాష్ట్ర ఉపఎన్నికలలో స్వతంత్రులకు ప్రతిపక్షాల మద్దతు

హైదరాబాదు, ఫిబ్రవరి 7

రాష్ట్ర శాసనసభకు ద్రోణాచలం నియోజకవర్గం నుండి ఫిబ్రవరి 14 వ, అమలాపురం నియోజకవర్గం నుండి ఫిబ్రవరి 16 న జరుగనున్న ఉపఎన్నికల్లో రాష్ట్రస్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, రిపబ్లికన్ పార్టీలు స్వతంత్రంగా పోటీచేస్తున్న అభ్యర్థుల్ని బలపరచ నిశ్చయించాయి.

ద్రోణాచలం లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సి. రామభూపాలరెడ్డితో శ్రీ చిన్న వెంకటప్ప (స్వ) పోటీచేస్తున్నారు. అమలాపురంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. రామభద్రరావుతో శ్రీ కూనిమల్లి వెంకటరత్నం (స్వ) పోటీచేస్తున్నారు.

## శ్రీ శ్యాంజీసింగ్ నిరాహారవ్రతం

### బీహారు ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు

పాట్నా, ఫిబ్రవరి 7

రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు శ్రీ శ్యాంజీసింగ్ నేడిక్కడ నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు. బీహార్ ప్రాథమిక ఉపాధ్యాయుల కోర్కెల పరిష్కారానికి ఆయన ఈ చర్యకు పూనుకున్నారు.

ఉద్యోగ నిబంధనలు మెరుగుపరచి వేతనాలు హెచ్చించాలని ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు.

## ఫ్రెంచి అధ్యక్షునికి ఆయూబ్ ఆహ్వానం

రావల్పిండి, ఫిబ్రవరి 7

సమీప భవిష్యత్తులో పాకిస్తాన్ సందర్శించ వలసినదిగా ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డిగాల్‌ను అయూబ్‌ఖాన్ ఆహ్వానించారు.

మూడురోజులు పాకిస్తాన్‌లో పర్యటించిన ఇక్కడి నుండి బయల్దేరిన ఫ్రెంచి ప్రధాని, విదేశాంగ మంత్రితో విడ్కోలు తెలుపుతూ శ్రీ అయూబ్ ఆహ్వానం గురించి వెల్లడి చేశారు.

విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన సమాచారాన్నిబట్టి, ఉభయ దేశాల నాయకులు సమితిలో చైనా ప్రవేశం, మొదలగువిషయాలపై చర్చలు జరిపారని పేర్కొనబడింది.

### చర్చల్లో ఫ్రెంచి ప్రధాని సంతృప్తి

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో తమ చర్చలు చాల సంతృప్తికరంగా ఫలప్రదంగా జరిగాయని ఫ్రాన్సు ప్రధాన మంత్రి శ్రీ జార్జి పాంపిడో న్న ఇక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడితోను, ఇతర ప్రభుత్వ నాయకులతోను తాము జరిపిన చర్చల ఫలితంగా ఫ్రాన్సు పాకిస్తానుల మధ్య స్నేహసంబంధాలు మరిత విస్తృతం కాగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్‌తో శ్రీ అయూబ్ ఖాన్ భేటి జరుపాలని తమ కోరిక అని శ్రీ పాంపిడో చెప్పారు.

ఫ్రాన్సు సందర్శించాలని ఫ్రాన్సు అధ్యక్షుల తరపున ప్రధాని పాంపిడో అందచేసిన ఆహ్వానానికి శ్రీ అయూబ్ ఖాన్ సమ్మతించినట్లు తర్వాత ప్రకటన వెలువడింది.

## ప్రధాని శాస్త్రి నేపాల్ పర్యటన

కాట్మండూ, ఫిబ్రవరి 7

భారత ప్రధాని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి వచ్చే బడ్జెటు సమావేశాల అనంతరం, నేపాల్ పర్యటనకు రావచ్చునని విదేశాంగ శాఖామంత్రి శ్రీ కీర్తినిధి బిష్టే నేడిక్కడ వెల్లడించారు.

పన్నెండురోజులు భారతదేశంలో పర్యటించి ఇక్కడికి తిరిగి వచ్చిన శ్రీ కీర్తినిధిబిష్టే విలేఖరులతో మాట్లాడుతూ, భారత ప్రభుత్వమూ, ప్రజలు నేపాల్ ప్రయత్నాలను కాంక్షిస్తున్నారనీ ఈ దేశవ్యాప్తశ్రేయోభివృద్ధికి ఉద్దేశించిన వివిధ పథకాల దివ్యజయ, అమలుకు సంపూర్ణ సహకారం యివ్వటానికి సంసిద్ధతను తెలియజేశారని వివరించారు.

## ఫ్రెంచి అధ్యక్షునికి ఆయూబ్ ఆహ్వానం

రావల్పిండి, ఫిబ్రవరి 7

సమీప భవిష్యత్తులో పాకిస్తాన్ సందర్శించ వలసినదిగా ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డిగాల్‌ను ఆయూబ్‌ఖాన్ ఆహ్వానించారు.

మూడురోజులు పాకిస్తాన్‌లో పర్యటించిన ఇక్కడి నుండి బయల్దేరిన ఫ్రెంచి ప్రధాని, విదేశాంగ మంత్రితో విడ్కోలు తెలుపుతూ శ్రీ ఆయూబ్ ఆహ్వానం గురించి వెల్లడి చేశారు.

విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన సమాచారాన్నిబట్టి, ఉభయ దేశాల నాయకులు సమితిలో చైనా ప్రవేశం, మొదలగువిషయాలపై చర్చలు జరిపారని పేర్కొనబడింది.

### చర్చల్లో ఫ్రెంచి ప్రధాని సంతృప్తి

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో తమ చర్చలు చాల సంతృప్తికరంగా ఫలప్రదంగా జరిగాయని ఫ్రాన్సు ప్రధాన మంత్రి శ్రీ జార్జి పాంపిడో న్న ఇక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

పాకిస్తాన్ అధ్యక్షుడితోను, ఇతర ప్రభుత్వ నాయకులతోను తాము జరిపిన చర్చల ఫలితంగా ఫ్రాన్సు పాకిస్తానుల మధ్య స్నేహసంబంధాలు మరిత విస్తృతం కాగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్‌తో శ్రీ అయూబ్ ఖాన్ భేటి జరుపాలని తమ కోరిక అని శ్రీ పాంపిడో చెప్పారు.

ఫ్రాన్సు సందర్శించాలని ఫ్రాన్సు అధ్యక్షుల తరపున ప్రధాని పాంపిడో అందచేసిన ఆహ్వానానికి శ్రీ అయూబ్ ఖాన్ సమ్మతించినట్లు తర్వాత ప్రకటన వెలువడింది.

# యు.సి.సి. స్థానంలో ఇంటర్మీడియెట్

## ఫిబ్రవరి 19 న రాజ్యసభలో అనధికార బిల్లు ప్రవేశపెట్టబడే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

పి.యు.సి. యూనివర్సిటీ తరగతి స్థానే తిరిగి ఇంటర్మీడియెట్ తరగతి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టబడాలని ప్రతిపాదించే అనధికార తీర్మానము రాజ్యసభలో ఫిబ్రవరి 19 తేదీన చర్చకు రాగలదు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సి. అమ్మన్న రాజా దేశంలో కళాశాల స్థాయిల

# 4 ఏండ్ల బ్రిటిష్ బాలుని ప్రాణం కాపాడిన భారతీయ వైద్యుని ప్రతిభ

## శ్రీ సూర్యా సాహసార్థానికి ఇంగ్లీషు డాక్టర్ల విస్మయం

లండన్ ఫిబ్రవరి 7

రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్ర చికిత్సకు ముందు వట్టి రక్తంలో నాలుగింట మూడు వంతులు కోల్పోయిన నెలుగు సంవత్సరాల వయస్సుగల ఇంగ్లీషు బాలుని ప్రాణాలను శ్రీ నారాయణ్ అనంత సూర్యా కాపాడినారు.

శ్రీ సూర్యా ప్రస్తుతం బ్రిటన్‌లో పనిచేస్తున్నారు. జిమ్మీ బోర్డెన్ అనే నాలుగు సంవత్సరాల వయస్సుగల ఇంగ్లీషు బాలుడికి లోల్టన్ ఆస్పత్రిలో ఎలోక్టన్ సహాయంతో శ్రీ సూర్యా శస్త్రచికిత్స చేశారు. 90 నిమిషాల పట్టింది. శస్త్రచికిత్స కాబోయే విశ్వవిద్యాలయ పట్టభద్రుడు శ్రీ సూర్యా మాంగలూరు వైద్యశాలలో శస్త్ర చికిత్సార్థం పనిచేశారు; బాలుని రక్తనాళాలలో ఒకదానికి రక్తం ఎక్కించవలసిందిగా తోటి డాక్టర్లను ఆదేశించారు. అతరువాత శస్త్రచికిత్స ప్రారంభించినారు.

ప్రయోగం లేదనుకుని శస్త్ర చికిత్సా సమయంలో బాలుని అతి క్రియలకు సన్నాహాలు చేశారు. కానీ బాలుని వాడి మాత్రం ఏమీ చేసే పరిస్థితి లేదు. శస్త్ర చికిత్స పూర్తయింది. కానీ బాలుడు బలహీనముగా ఉన్నాడు జిమ్మీ. వార్డులోకి మార్చేటప్పుడు లేక పోయినప్పటికీ అయిదు గంటలు శస్త్ర చికిత్సా సమయంలోనే అట్టిపెట్టారు. ఆరువాత వార్డులోకి తీసుకు వెళ్ళారు. మంచం పక్కన ఒక వర్సు అట్లా 12 గంటలు కూర్చున్నది.

లండన్ రాయల్ ఆస్పత్రిలో పనిచేసే పీయల్ వర్జిల్ అధికారి శ్రీ మూర్తి అట్లా చెప్పారు శస్త్ర చికిత్స జరిగేవరకే పచ్చిపోతాడనుకున్నాను. వయస్సు బాలా తక్కువ, బాలా రక్తక్షయమైయినది; బాలా ప్రమాదకరమైన శస్త్రచికిత్స.

ఒక్కలో లేచి కూర్చోగలుగుతున్నాడు జిమ్మీ ఇప్పుడు. కడుపులు నొప్పి అంటాడు. అతడు బాగుపడే పరిస్థితి మంచి ఇటికి వెళ్తాడు.

సమస్యపూర్తిగా శ్రీ సూర్యా చేసిన శస్త్రచికిత్స ఫలితంగానే జిమ్మీ బ్రతికాడని అస్పత్రి ప్రతినిధి, జిమ్మీ తండ్రి శ్రీ పి. పి. తెలిపారు.

శ్రీ సూర్యా 1962 మార్చి లండన్‌లో పనిచేస్తున్నారు. ఎడిన్‌బరో రాయల్ కాలేజీ ఆఫ్ సర్జన్స్‌లో ఫెలో స్థాయిలో భారతదేశానికి తిరిగి వెళ్లాలని కోరుకున్నారు.

## గుజరాత్ కొత్తనగరం నిర్మాణంలో లేలాండ్ ట్రక్కుల వాడకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

గుజరాత్‌లో కొత్త నగరం గాంధీనగర్ నిర్మాణం మొదటి దశలో ప్రయోగించేందుకు రూ. 1,60,000 లు చేసే లేలాండ్ ట్రక్కులను సప్లయి చేయవలసిందిగా గుజరాత్ ప్రభుత్వం కోరినది.

మద్రాసు చేరవలోని ఎన్నూర్-ఆలోక్ లేలాండ్ లిమిటెడ్ కర్మాగారంలో నిర్మిస్తాయి ఈ ట్రక్కులను.

నిర్మాణంలో ఉపయోగించి నగరం మామూలు రేరవేయడానికి ఉపయోగిస్తారు ఈ వాహనాలను.

లాక్‌హైర్ లేలాండ్ మోటార్స్ కార్పొరేషన్ సంస్థలు 1964 లో మొత్తం రూ. 10,20,0,000 లు చేసే వాహనాలను ఎగుమతి చేసినవి. బ్రిటన్‌లోని ఈ సంస్థ నుంచి రూ. 6,60,000 0 లు చేసే వాహనాలను ఎగుమతి చేసినది.

## జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్

బొంబాయి, ఫిబ్రవరి 7

దేశ ఆర్థికాభివృద్ధి స్వాతంత్ర్యపూర్వకము వారి సామిక్యముగా వెనుకబడిన ప్రాంతాల విషయంలో జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషను ప్రత్యేక ప్రణాళికలు వేసి రాష్ట్ర పరిశ్రమల విస్తరణకు విధానాన్ని రూపొందించాలని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

కార్పొరేషను దశమ వార్షికోత్సవాలలో పాల్గొంటూ శ్రీ పాటిల్ చిన్నతరహా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించగా ఉపయోగపడుతుందని, కర్మాగార సమస్యలపరిష్కారాలలో ప్రజాస్వామ్య పద్ధతి పాటించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నది.

## మంత్రుల ప్రవర్తన నియమావళి సవరణకు శ్రీ పట్నాయక్ సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

ఒరిస్సా మంత్రులపై అరోపణలను విచారించి రికార్డులు అనేక పెద్దమ్యాలు ఉత్పన్నమౌతున్నాయనీ, మంత్రుల ప్రవర్తనకు సంబంధించిన నియమావళిలో ఎలాంటి మార్పులు తేవాలో పరిశీలించవలసి వున్నదనీ, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నేడు విలేకరులతో అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడితో సహా కొందరు కేంద్రమంత్రులతో కూడ ఇప్పటికప్పుడే చర్చలు జరిపినట్లనీ, ఈ చర్చలు యింకా కొనసాగుతాయనీ ఆయన అన్నారు.

## వాంతులకు కారణమైన మధ్యాహ్న భోజనం

తిరువరూర్, ఫిబ్రవరి 7

స్థానిక పాఠశాల సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు చెందిన 61 మంది పిల్లలు మధ్యాహ్న భోజనం తినగానే వాంతులు చేసుకున్నారు. వారిని అస్పత్రికి పంపించారు.

## మంథెని హైస్కూల్‌లో "మాక్ పార్లమెంటు"

మంథెని, ఫిబ్రవరి 7

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 5 న విద్యార్థులు మరియు అధ్యాపకబృందం సంయుక్త ఆధ్వర్యమున "మాక్ పార్లమెంటు" ఉన్నతి స్థాయిని జరిగినది. మాజీ ఎం.ఎల్.ఎ. మరియు అడ్వొకేట్ శ్రీ జి. రాములు స్పీకరుగా, శ్రీ లోకే కిషన్ రావు అధ్యక్షుడుగా, శ్రీ కె. సత్యనారాయ ఉపాధ్యక్షుడుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పథానిగా మరియు శ్రీ ఎం. రాజన్న, శ్రీ కిషన్, శ్రీ వెంకటరావు, శ్రీ గంగాధర్ కిషన్ రావు, శ్రీ ప్రేమ్ ప్రకాశ్ రెడ్డి, శ్రీ లక్ష్మీరాజ్, శ్రీ రాజ్ ప్రకాశ్ రెడ్డి ప్రభృతులు మంత్రులుగా శ్రీ ఆనంద్ రెడ్డి, శ్రీ జి. సీతారామశర్మ, శ్రీ ప్రభాకర్ రావు, శ్రీ రామయ్య, శ్రీ జి. సత్యనారాయణ, శ్రీ రామచంద్రరావు, శ్రీ సత్యనారాయణ రావు ప్రభృతులు పత్రికా ప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రశ్నోత్తరాల సమయాన అరం "అపారక లీ సిరోదము" బిల్లు ప్రవేశపెట్టబడింది. స్థానిక ఉద్యోగులు, ఉద్యోగేతరులు; పాఠశాలలఉపాధ్యాయులు, బాలికలు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని శ్రద్ధతో తిలకించారు. పథాయతి సమితి అధ్యక్షులు శ్రీ పి. కిషన్ రావు సేవట్స్ కమిటీ సభ్యులు శ్రీ వెంకటాచారి అన్నలు అధ్యక్షుడు కాగా కార్యక్రమాన్ని సమీక్షిస్తూ నిర్వహణావిధానాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల కృషిని ప్రజ్ఞాపాటవాలను సమర్థనము, పాఠశాల జాతీయ గీతాలాపనతో "మాక్ పార్లమెంట్" ముగిసింది.

### స్వపరిపాలన దినోత్సవం

ఇటీవల బాలుర ఉన్నత పాఠశాలలో జరుపబడిన స్వపరిపాలన దినం బాలురచే అత్యుత్సాహముగా జరుపబడినది. స్థానిక పురప్రముఖులు పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ టి. బుచ్చయ్య ప్రధానోపాధ్యాయుడుగాను, సంఘకార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ సహాయక ప్రధానోపాధ్యాయుడుగాను, ప్రత్యేకంగా ఎన్నుకొనబడిన బాలురు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి ఉద్యోగులుగా తమ పాత్రలను తగు కృషితో నిర్వహించారు. బాలికలఉన్నతపాఠశాలల్లోకూడ స్వపరిపాలనా దినోత్సవము బాలికలచే సమర్థవంతంగా జరుపబడింది.

### లాలా లజపత్ రాయ్ జన్మదినోత్సవం

బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన లాలాలజపత్ రాయ్ శతవార్షిక జన్మదినోత్సవ సందర్భంలో "లజపతిరాయ్ జీవిత చరిత్ర, త్యాగములపై ఇంగ్లీషు, తెలుగుభాషలలో వక్తృత్వ పోటీలు నిర్వహించబడినవి. ఇంగ్లీషు పోటీలలో కుమార్ రాజ్ ప్రకాశ్ రెడ్డి తెలుగుపోటీలలో కుమార్ ఎల్. సత్యనారాయణ రావు ప్రథములుగా ఎన్నికచేయబడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లజపత్ రాయ్ గుణగణాలను పాఠశాల అసెంబ్లీలో వివరించి, జాతీయ సమైక్యతకు ప్రజ్ఞను పాటుచేసుకోవలసినదని పిలుపునిచ్చారు. లజపతిరాయ్ జన్మదినోత్సవ సందర్భములో "సాధన" మాసపత్రిక ప్రత్యేక సంచిక పాఠశాలకు వెలువరించబడ్డది.

## అవ్వస్త్రదేశాల హామీకు అవసరం

అర్.కె. నెహ్రూ ప్రకటన

న్యూయార్క్ ఫిబ్ 7

అణ్వస్త్రాలులేని దేశాలకు, అణ్వస్త్రాలు దాడులనుంచి రక్షణ కల్పించేందుకు అణ్వస్త్రాలున్న దేశాలన్నీ కలిసి హామీ యివ్వాలనే అభిప్రాయాన్ని అమెరికాలోని భారతరాయబారి శ్రీ ఆర్.కె. నెహ్రూ నేడు వ్యక్తపరచారు.

అమెరికన్ వ్యాపార సంస్థల ప్రతినిధుల వారిచ్చిన విందులో శ్రీ నెహ్రూ పాల్గొంటారు.

ఇండియా మొదలయిన అణ్వస్త్రాలు లేని దేశాలు అణ్వస్త్రాలకారణ రక్షణ కోరుతున్నాయి అని ఆయన అన్నారు. ఈ విషయంలో భారత ప్రధాని చేసిన ప్రతిపాదనకు సమాధానం కోసం నిరీక్షిస్తున్నామని ఆయన అన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో సభ్యత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

సాలార్‌జంగ్ మ్యూజియంలో సభ్యులుగా, శ్రీ ఎ. వి. పాపయ్య స్థానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శ్రీ కె. ఎస్. అనంతరామన్, ఐ. ఎ. ఎస్. ను నామినేటు చేస్తూ 1965 జనవరిలో ఆఖరివారంలోపల్ని ప్రతికల్లో ప్రకటించారు.

శ్రీ ఎం. పి. పాయ్ యిచ్చిన రాజీనామాను ఆమోదించి, శ్రీ కె. ఎస్. అనంతరామన్ రెవిన్యూబోర్డు సభ్యులు హోదాలో యీ బోర్డులో యిరుగుతారు. సభ్యులుగా ఉన్నారనీ, హోదా మార్పును మాత్రమే ప్రకటించారనీ యీ సందర్భములో వివరించడం జరిగినది.

# ఇతోధిక ప్రయోజనకరంగా ఇండియాకు సహాయం

## శ్రీమతి బార్బరా కాజిల్ వివరణ

లండన్, ఫిబ్రవరి 7

ఇండియా, పాకిస్తాన్‌లకు ఇప్పుడు యిస్తున్న సహాయాన్ని చాలా మెరుగుపరిచేస్తామని వాగ్దానం చేసే స్థితిలో లేమని బ్రిటన్ ప్రస్తుతం. కానీ ఇప్పుడు ఇస్తున్న సహాయాన్ని, ఇతోధిక ప్రయోజనకరంగా వినియోగించేటట్టు మాత్రం చేయగలరని బ్రిటన్ విదేశాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి బార్బరా కాజిల్ ఈ సంగతి చెప్పారు. ఇండియా, పాకిస్తాన్‌లలో రెండు వారాలు పర్యటించి వచ్చారు శ్రీమతి కాజిల్ ఇటీవలే.

భారతదేశములో పెద్ద ప్రాజెక్టులలో కొన్నింటికి బ్రిటన్ సహాయం పడుతున్నది. వాటి గురించి ప్రధాని నెహ్రూ ఘనమైన సభ్యులతో శ్రీమతి కాజిల్ సుదీర్ఘ మంతనాలు జరిపారు. సాంకేతిక రంగములో మారుతున్న ఇండియా అవసరాలను చర్చించినారు. దుర్గాపూర్ ఉక్కు కర్మాగారానికి బ్రిటన్ ఇస్తున్న సహాయం గురించి కూడా శ్రీమతి కాజిల్ చర్చించినారు.

వ్యవసాయాభివృద్ధి విషయములో యీ రెండు దేశాలకూ బ్రిటన్ చాలా సహాయపడినది. ఇంకా యెక్కువగా సహాయపడాలని సంకల్పించినది. ఈ విషయం గురించి ఉభయ ప్రభుత్వాలతో మంతనాలు జరిపినారు శ్రీమతి కాజిల్.

## విద్యాశాఖ తాత్కాలిక గుమాస్తాల సర్వీసు

క్రమబద్ధం విషయమై ప్రభుత్వ వివరణ

హైదరాబాదు, ఫిబ్ర 7.

ప్రభుత్వశాఖలలో మూడు సంవత్సరాలు అపైన సర్వీసుఉన్న తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంటు చేస్తారనీ మొదటి నియామకం లేక ప్రమోషన్ అయిన, తాత్కాలిక ఉద్యోగులందరినీ ఒక సంవత్సర కాలములోనే వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తారనీ సభ్యులకు శీతాకాల సమావేశాలలో ముఖ్యమంత్రి ప్రకటించినట్టు వార్తా పత్రికలలో ప్రచురించారు. వ్యాసాలలోని గుమాస్తాల సర్వీసుల రెగులరైజేషన్‌కు సంబంధించి అనేక సభలలో ప్రశ్నోత్తరాల సందర్భములో ఈ విషయమైన ప్రకటనచేయడం జరిగింది. ప్రజల సమాచారార్థమై దిగువ వివరణ ఇవ్వబడుతున్నది.

ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి 1968 మే 1వ తేదీకి ముందు మూడు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న తాత్కాలిక ఉద్యోగులు, అని నిరవధికంగా కొనసాగే పక్షంలో, వారిని భాయమైనవిగా చేయడంగా జరిగింది. ఉద్యోగాలను భాయం చేసినంతమాత్రాన ఆ ఉద్యోగములో మూడు సంవత్సరాల సర్వీసులో ఉన్న ఉద్యోగులను పర్మినెంటు చేయడము భావించరాదు. నియమాలకు విరుద్ధంగా అర్హతగల వ్యక్తులు మాత్రమే యీ రెగ్యులరైజేషన్ లాభాన్ని పొందగలుగుతారు. అదే విధముగా ఉద్యోగానికి సంబంధించిన నిబంధనలు లేకుండా కారణం గానూ సీలేక ఇతర కారణాలవల్ల లేక తాత్కాలిక ప్రాతిపదికపై నిర్బంధముగా ప్రమోషన్ లేక నియామకం జరిగిన సందర్భాలలో మాత్రమే ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. అంతే గాని సాధారణ మార్గాలలో విద్యాయోగ్యతలు, అర్హతగలవ్యక్తులు తిరిగి నియామకాలు జరగాల్సిన ఉద్యోగాలలో సర్వీసు నిబంధనలు అనుసరించి అత్యవసర ప్రాతిపదికపై తాత్కాలికంగా నియమించబడిన వ్యక్తుల దరి సర్వీసులను రెగులరైజ్ చేయడము ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. మామూలు నిబంధనలను అనుసరించి అర్హతగల వ్యక్తులు సర్వీసులను రెగ్యులరైజ్ చేయడము జరుగుతుంది.

## గుజరాత్‌లో ఇన్‌కమ్‌టాక్స్ అధికార్ల దాడులు

అహ్మదాబాద్, ఫిబ్ర 7

గత మూడు నెలలను డిసెంబరు గుజరాత్‌లో జరుపబడిన అధికార్లు జరిపిన దాడులన్నిటి దాదాపు రు. 88 లక్షల గుర్తింపునకు బయల్పడగలదని ఇంకా అధికారవర్గాలు భావిస్తున్నాయి.

ఈ మూడు మాసాలలో 44 మంది వ్యాపారులు తమ రహస్య ఆదాయాన్ని వెల్లడించారు. ఈనాటికి రు 28.50 లక్షలవరకు ఉండగలదు.

## పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, ఫిబ్ర 7

వండర్‌పాక్‌లోని సూర్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ మేనేజ్‌మెంటు వారికి పరిశ్రమలకు మధ్య యేర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారార్థమై హైదరాబాద్‌లోని కార్మిక న్యాయస్థానానికి ప్రభుత్వం విడదీసింది. పరిశ్రమల తరపున వకీలు పాక్ పాల్గొని కార్మికసంఘం ప్రతినిధులు హాజరవుతారు.

## ఢిల్లీలో సోవియట్ చలనచిత్రోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్ర 7

సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్.కె. హెగ్డే ఇటీవల ప్లాజా సినిమాలో సోవియట్ చలనచిత్ర వారోత్సవాన్ని ప్రారంభించారు.

భారతదేశములో "సోవెక్స్ పోర్టి ఫిలిమ్" ప్రతినిధి నికొలాయ్ ఎస్ స్టోలియార్కోవ్ యీ సందర్భంగా మాట్లాడుతూ భారత, సోవియట్ దేశాల మధ్య చలనచిత్రాల ఆదాన ప్రదానానికి గొప్ప భవిష్యత్తు వున్నదన్నారు. సోవియట్ దేశములో భారతీయ చిత్రాలు బహుళ ప్రజాదరణను పొందుతున్నాయి. గత సంవత్సరము సోవియట్ దేశం భారతదేశము నుండి అనుచల చిత్రాలను కొన్నది. భారత ప్రజల జీవితం, సంస్కృతి, కళలను చిత్రించే యీ చలన చిత్రాలు సోవియట్ ప్రజల ఆదరణను పొందాయి.

చలన చిత్ర వారోత్సవం ఆరంభ రోజున "అశాంతపూరిత విషాదాంతం" అన్న సోవియట్ చలనచిత్రం చూపబడింది. "విప్లవ ఇతివృత్త ఉత్తమ చిత్రంగా యీ చిత్రం 16వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవములో బహుమతిని పొందింది.

"భారతదేశపు ఉత్తమపుత్రుడు" అన్న శీర్షికగల కీర్తిశేషులు జవహర్ లాల్ నెహ్రూకు సంబంధించిన డాకుమెంటరీ చిత్రంకూడా చూపబడింది.

## చేనేత పనివారికి ఋణాల మంజూరు

విధానాల పునః పరిశీలనకు చేనేత బోర్డు నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్ర 7

చేనేత పనివారికి సహకార బ్యాంకులు, చేనేత పనివారల సహకార సంఘాలు ఋణాలు మంజూరు చేయడములో అవలంబిస్తున్న విధానాలను పరిశీలించి వాటిని మెరుగుపరచడానికి సంఘాల వ్యవస్థలోగల లోపాలను సవరించి వాని వలన చేనేత పని వారలకు పూర్తిప్రయోజనము లభ్యమగునట్లుచేయడానికిగల అవకాశాలను కనుగొనుటకై రిజర్వ్ బ్యాంకు రూపొందించిన పథకము ప్రత్యేక శ్రద్ధతో అమలుపర్చడానికి దేశంలో వివిధ ప్రాంతాలలో కొన్ని ప్రయోగాత్మక కేంద్రాలను నెలకొల్పడానికి అఖిల భారత చేనేత బోర్డు నిశ్చయించినది.

ఈ కేంద్రాలు రిజర్వ్ బ్యాంకు సలహాపై నిర్ణయించబడగలవు. నాలుగు సహకార కేంద్రబ్యాంకులు పనిచేస్తున్న తూర్పు గోదావరి జిల్లాలో ప్రస్తుత నిధికమమలు జరుపబడు చున్నవి. రాజమండ్రి కేంద్ర స్థానముగా ఒక సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు ఈ పథకాన్ని పరిశీలిస్తున్నారు.

ఈ పథకంక్రింద ఈ నాలుగు కేంద్ర బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు పరపతి హద్దు అంతకు క్రితము ఉన్న రు. 5.91 లక్షల నుండి రు. 18.59 లక్షలకు పెంచబడినది.

## ఎగుమతులు చేసే సరకు మొత్తంమేరకు దిగుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఎగుమతులు చేయుదలచిన మొత్తం మేరకు దిగుమతులు చేసుకోడానికి హక్కుగల్గే పథకాన్ని చిన్నతరహా పరిశ్రమలకు పరిశీలించే యడాపికగల అవకాశాలను పరిశీలిస్తున్నామని కేంద్ర పరిశ్రమల, భారీ ఇంజనీరింగు శాఖ మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నిన్న ఇక్కడ చెప్పుకొచ్చారు.

దశమ వార్షికోత్సవ సందర్భమున జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషను నిర్వహిస్తున్న "పారిశ్రామిక సమావేశంలో పాల్గొంటూ శ్రీ సింగ్ ఈ విధంగా రాగలిగినదని తెలిపారు. యిప్పటి నుండి పరిశీలనం లభించని ప్రశ్నలు పడలు. వేల కోట్ల రూపాయల పన్నులు యెగవేసేటకు సంబంధించిన కుంభకోణాల వివరాలను గురించి విదారణ జరిపి జస్టిస్ వివియన్ బోస్ సమర్పించిన నివేదికను గురించి చాలమంది తెలియుదు. యీ నివేదికను ప్రభుత్వం యేం చేసిందో మనకు అంతగా తెలియదు కాని దాస్ కమిషన్ నివేదికకు మాత్రం ప్రపంచ ప్రచారం సిద్ధించబడినది.

## నెహ్రూ అనంతరం

నెహ్రూజీ అస్తమయం తరువాత తలయెత్తిన రాజకీయాలలో కైరాన్ మరొక విధంగా వ్యవహరించి వుంటే పరిస్థితులు యే రూపులో వుండేవో అని కొందరు జిజ్ఞాసువులు ప్రశ్నలు వేసుకుంటున్నారు. ఈ ప్రశ్నలకు యిక యిప్పుడు సమాధానము కనుక ప్రయోజనం లేదు. అనుగగూడని పోరాటం జరిగిపోయింది పంజాబ్ లో. కొత్త ప్రభుత్వం ప్రతాప్ సింగు కైరాన్ ఫోటోలను తొలగించి వేసినా; కైరాన్ హయాములో తీసుకొన్న నిర్ణయాలను మార్చి వేసినా, అంతటితో యిది ఆగిపోలేదు. దాస్ కమిషన్ నివేదిక వ్యవహారం యిక యితటితో ముగిసినదని చెప్పడము రాజకీయజ్ఞానం కాదు; ఎప్పుడు అవసరమౌతుందో యేమోనని యీ నివేదిక యింకా రిజర్వులోనే వొక ఆయుధంగా ఉండవలసిన.

## ప్రజల ప్రశంస

ముఖ్యమంత్రి కీయాల సూటిగా ప్రజలు సూటిగా ప్రతాప్ సింగ్ కైరాన్ నిర్వహించిన ప్రముఖమైన పాత్రను యెన్నటికీ మరచిపోలేదు. ప్రజల హృదయాలలో ప్రతాప్ సింగ్ కైరాన్ పట్టుకున్న శక్తి సామర్థ్యాలను, ధైర్య సాహసాలను, భయపడక ఉక్కు పిడికిలితో ప్రతాప్ సింగ్ కైరాన్ పంజాబ్ సమైక్యతను కాపాడబోయి నచో తీవ్రమైన పరిణామాలు కలగియుండేవి. పంజాబులో యెగుడులేని ఆర్థిక పురోగతిని పాడుచేయడము, మతోన్మాదశక్తులను విర్రవీగుతూ అణచి పెట్టడము, తూర్పు రక్షణ కార్యక్రమాలలో పంజాబ్‌కు అత్యున్నతమైన స్థానాన్ని సంపాదించి పెట్టడము ప్రతాప్ సింగ్ కైరాన్ రాజకీయ జీవితములో ప్రధానమైన మూడు ఘట్టాలు.

పెద్దయెత్తున కమ్యూనిస్టు కైరాదురాక్రమణ జరుగుతున్న రోజులలో అన్ని వైపుల నుండి రాజకీయాదాయాలు, నిరాశా నిస్పృహలు ప్రబలించి, వాయువులైన వారు ధైర్య సాహసాలతో ప్రజలను సమీకరించవలసిన క్లిష్టమైన రోజులవి; అప్పుడు కొన్ని కైరాన్ వర్గాలు అడుగులు విధించినవి; కానీ అగడ్డరోజులలోనే కైరాన్ నిజమైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినాడు; అ తేజాదు అప్పుడే అయన మన మహానాయకులకి అత్యంత విశ్వసనీయుడుగా నిరూపించుకున్నాడు; నాయకత్వము వహించడము కంటె నాయకుడు ఆశయాలకు, ఆదేశాలకు, విధానాలకు విశ్వాసపాత్రముగా వ్యవహరించడము చాల కష్టమైన పని. అందులో సర్దార్ ప్రతాప్ సింగ్ కృతకృత్యుడయినారు.

## క్షుణ్ణక్షణ పోరాటం

గడచిన యెనిమిది సంవత్సరాల కైరాన్ జీవితము ప్రతిక్షణము పోరాటములో గడచినది. కైరాన్ పార్థక నామధేయుడు. అనుచరులకు, సహచరులకు, ఆత్మీయులకు ఉదారముగా సహకరించవలసిన తరుణాలలో తరిగిపోయినవి. అనేకసార్లు అయన మన మహానాయకులకి అత్యంత విశ్వసనీయుడుగా నిరూపించుకున్నాడు; నాయకత్వము వహించడము కంటె నాయకుడు ఆశయాలకు, ఆదేశాలకు, విధానాలకు విశ్వాసపాత్రముగా వ్యవహరించడము చాల కష్టమైన పని. అందులో సర్దార్ ప్రతాప్ సింగ్ కృతకృత్యుడయినారు.

## శ్రీ యం. రామకృష్ణ

లను, నిష్కళంకమైన దేశభక్తిని, నిర్మలమైన నిండు మనస్సును ప్రత్యక్షపరచగా నిలిపోగలము.

మొన్న పట్టభద్రుడైనటువంటి భారత రాజధానికి సమీపములో హరితకుల నేతిలో ప్రాణాలను కోల్పోయిన ప్రతాప్ సింగ్ కైరాన్ రాజకీయ జీవితం దాదాపుగా సగభాగం సంవత్సరాల క్రిందట అమృతసర్‌లో ఆరంభమైనది. ఫోర్డు మోటార్ కంపెనీ కార్మికుడుగా పనిచేస్తూ ప్రతాప్ సింగ్ కైరాన్ మిచిగాన్ విశ్వవిద్యాలయం నుండి రాజకీయ, ఆర్థిక శాస్త్రాలలో యమ్.ఏ. డిగ్రీ సంపాదించినారు. అమెరికాలోనే కైరాన్‌కు గదర్ పార్టీ విప్లవ కార్యక్రమాలతో పరిచయ పర్చుకుంది జాతీయదృక్పథంతో, సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తితో అకాలీపార్టీ పంజాబ్ రాజకీయాలలో ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించిన రోజులలో కైరాన్ ఆ పార్టీలో ప్రముఖమైన పాత్ర నిర్వహించినారు.

## ప్రతిక స్థాపన

అదే రోజుల్లో అయన "నూతన శకం" అనే పత్రికను స్థాపించి సంపాదకులుగా పనిచేసినారు. ప్రజలలో అయనకున్న సంబంధాలు, పలుకుబడి, అచంచలమైన పట్టుదల, అపరిమితమైన సమీకరణశక్తి ఫలితంగా కైరాన్ సర్దార్‌గా ప్రఖ్యాతి పొందాడు. 1932వ సంవత్సరములో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నందువలన అయనకు అయిదు సంవత్సరాలకఠిన కారాగార శిక్ష లభించింది. 1941 నుండి తొమ్మిదిన సంవత్సరాల పాటు (అంటే అకాలీపార్టీ ఉద్యమ స్వరూపంలో ఉన్న కాలంలో) సర్దార్ కైరాన్ పంజాబ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెసు ఉద్యమాలు, సంస్థను పటిష్ఠపరచడము దూసాగించినారు. తరువాత పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా, కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడుగా కైరాన్ పెక్కు కార్యక్రమాలను అత్యంతసమర్థవంతముగా నిర్వహించడం జరిగింది.

## శ్రీ కైరాన్ ప్రతిభ

దేశవిభజనవర్ధ వసానముగా అగ్నిగుండముగా మారిన పంజాబ్ చరిత్రలోను, కైరాన్ రాజకీయ జీవితములోను 1946 జనవరి, 1964 జూన్ మధ్యకాలము అన్నివిధాలా గడనీయమైనది. ఫ్రాన్సిస్ మాస్టర్ తంగాల పలె ముందుకుకి సమస్యలు కాకిపిలిచి తట్టుకొనడము ప్రతాప్ సింగ్ కైరాన్ ప్రత్యేకలక్షణము తప్పితే ముగా పంజాబ్ ప్రతాప్ సింగ్ కైరాన్ వాయకత్వములో అపూర్వమైన ఆర్థిక అభివృద్ధిని సాధించినది. ఆర్థికముగా అభివృద్ధి పరిచి, సాంఘికముగా అభ్యుదయమైన కైరవ్యాన్ని, రాజకీయముగా యెన్నదగిన స్థిరత్వాన్ని కైరాన్ పంజాబ్‌కు ప్రసాదించినాడు. 1957 లో రెండవ సాధారణ యెన్నికలకు ముందు; 1961 లో మూడవ సాధారణ యెన్నికలకు ముందు పంజాబ్‌లో మతోన్మాదశక్తులు ప్రచండముగా విజృంభించినవి.

## సుదీర్ఘ ఉద్యమం

1911 లో అకాలీ పంథాలో సుదీర్ఘ ఉద్యమము, జైతాన్ గ్, పశ్చిగ్ గల అమరణ నిరాహారదీక్షలు దేశములో యెక్కడ ఆందోళనకు కారణమైనవి. మతోన్మాదులు కత్తిదూసి పంజాబ్ కత్తిదూసి పంజాబ్ లో అల్లరి చేసినవి. ఈ సమస్యలు పరిష్కరించడానికి ప్రతాప్ సింగ్ కైరాన్ ప్రత్యేక శక్తి సామర్థ్యాలను, ధైర్య సాహసాలను ప్రదర్శించినారు. ఆ సమస్యలు పరిష్కరించడానికి ప్రతాప్ సింగ్ కైరాన్ పంజాబ్ సమైక్యతను కాపాడబోయి నచో తీవ్రమైన పరిణామాలు కలగియుండేవి. పంజాబులో యెగుడులేని ఆర్థిక పురోగతిని పాడుచేయడము, మతోన్మాదశక్తులను విర్రవీగుతూ అణచి పెట్టడము, తూర్పు రక్షణ కార్యక్రమాలలో పంజాబ్‌కు అత్యున్నతమైన స్థానాన్ని సంపాదించి పెట్టడము ప్రతాప్ సింగ్ కైరాన్ రాజకీయ జీవితములో ప్రధానమైన మూడు ఘట్టాలు.

పెద్దయెత్తున కమ్యూనిస్టు కైరాదురాక్రమణ జరుగుతున్న రోజులలో అన్ని వైపుల నుండి రాజకీయాదాయాలు, నిరాశా నిస్పృహలు ప్రబలించి, వాయువులైన వారు ధైర్య సాహసాలతో ప్రజలను సమీకరించవలసిన క్లిష్టమైన రోజులవి; అప్పుడు కొన్ని కైరాన్ వర్గాలు అడుగులు విధించినవి; కానీ అగడ్డరోజులలోనే కైరాన్ నిజమైన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినాడు; అ తేజాదు అప్పుడే అయన మన మహానాయకులకి అత్యంత విశ్వసనీయుడుగా నిరూపించుకున్నాడు; నాయకత్వము వహించడము కంటె నాయకుడు ఆశయాలకు, ఆదేశాలకు, విధానాలకు విశ్వాసపాత్రముగా వ్యవహరించడము చాల కష్టమైన పని. అందులో సర్దార్ ప్రతాప్ సింగ్ కృతకృత్యుడయినారు.

## 1964 ఉత్తమ బ్రిటిష్ నటుడు: శ్రీ అటెన్‌బరో

ఫిలిమ్ విమర్శకుల నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 7

1964లో ఉత్తమ బ్రిటిష్ నటుడు శ్రీ రిచర్డ్ అటెన్‌బరో అని బ్రిటిష్ ఫిలిమ్‌విమర్శకులు నిర్ణయించినది. ఢిల్లీ అంతర్జాతీయ ఫిలిమ్ ఉత్సవాలకు శ్రీ అటెన్‌బరో వోల్టైర్ మరియు గాంధీ ఫిలిమ్ మాకింగ్ సందర్భంలో ఇండియాలోనే ఉన్నారు సంగతి తెలిసినదే.

"స

## విన్‌స్టన్ చర్చిల్ స్మారకనిధి

### వచ్చే సంవత్సరం నుంచి ఫెలోషిప్పులు

లండన్, ఫిబ్రవరి 7

విన్‌స్టన్ చర్చిల్ స్మారక నిధి ప్రణాళికలో ఫిబ్రవరి మొదటి తేదీన ఏర్పడినది. ఈ నిధికి డబ్బు ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండ్, అమెరికా కూడా సంతరించుతవి

కామన్‌వెల్త్‌లోని మరో దేశంలో లేదా అమెరికాలో కొంతకాలం ఉండి శిక్షణ పొందడానికి వీలుగా వివిధ వృత్తుల వారికి చర్చిల్ ఫెలోషిప్పులను శాశ్వత నిధి నుంచి ఇస్తారు.

విద్యార్థులకూ, విద్యావంతులకూ మాత్రమే పరిమితం కాదు ఈ అవార్డులు— రకరకాల వృత్తులలో పనిచేసే స్త్రీ పురుషులకూ ఇస్తారు. స్వయంగా విదేశాలలో పర్యటించివస్తే తమ వాణిజ్యానికి, వృత్తికి, పరిశ్రమకూ, సమాజానికి ఇతోధికంగా ప్రయోజనపడే అవకాశం ఉన్నవారందరికీ ఇస్తారు.

చర్చిల్ ఫెలోషిప్పులను మొదటిసారి వచ్చే సంవత్సరం ఇస్తారు. ఇట్టి నిధి ఏర్పాటుకు సంబంధించిన ముసాయిదాలు 1950 తరువాత ప్రపంచమయినవి. తన తరువాత తన పేర విద్యా నిధి ఏర్పాటుకు అతరువాత సర్ విన్‌స్టన్ చర్చిల్ అంగీకరించినారు.

ప్రత్యేక నైపుణ్యం, విద్యార్హతలతోపాటు శీల సంపద, మేధాశక్తి, నాయకత్వ లక్షణాలుండే వారికి ఈ ఫెలోషిప్పులు లభిస్తవని స్మారక నిధికి సంరక్షకులు ఇచ్చిన వివరణ ప్రకారం ఏర్పడిన సంఘము అధ్యక్షుడు లార్డు ఆలెగ్జాండర్ చెప్పారు.

కామన్‌వెల్త్ దేశాలలో యీ నిధికి సేకరించే విరాళాల నిర్వహణ, ఆయా దేశాలలో యీ జాబితాలకు అర్హులయ్యే అభ్యర్థులను ఎంచడం— ఆయా దేశాలలో ఏర్పడే ట్రస్ట్ కమిటీలు చేయవలసినదని, ఈ సంఘపు కార్యకలాపాలను లండనులోని కేంద్ర మండలి సంయోజనం చేస్తుంది.

ఈ మహోన్నతమైన వేత్త స్మారకచిహ్నం ఏర్పాటు నిమిత్తం పది లక్షలు ఆస్ట్రేలియా పౌండ్లను సంతరించేందుకు తమ దేశంలో ఒక సంఘం ఏర్పడినదని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి సర్ రాబర్టు మెంజీస్ చెప్పారు.

విన్‌స్టన్ చర్చిల్ స్మారక నిధిని ఏర్పాటు చేయడం ద్వారా మాటలను చేతలుగా మార్చడం ప్రారంభమవుతుందన్నారు. న్యూజీలాండ్ ప్రధాన మంత్రి శ్రీ కీత్ హోలీయాక్, నిధికి ఇతమొత్తం విరాళముగా పౌ 50,000 లు ఇచ్చినది ప్రభుత్వము.

## ప్రాంతీయ రవాణా సర్వే

హైదరాబాద్, ఫిబ్ 7

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఇతర రంగాలలో జరిగే అభివృద్ధిని దృష్టిలోఉంచుకుని వచ్చే 10, 15 సంవత్సరాల కాలములో యీ ప్రాంతములో కావలసిన రవాణా అవసరాలు, ప్రస్తుతముఉన్న వివిధ రవాణామార్గాలతో సమన్వయం చేయడానికి వీలుగా రాష్ట్రములో రవాణా సర్వే జరపడానికి ఒక పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసింది వివిధ రవాణామార్గాల సమీకృత అభివృద్ధికి ప్రణాళిక సమకూర్చిందడానికే యీసర్వే ఉద్దేశించబడింది. ప్రస్తుతముఉన్న రవాణా పరిణామము స్థితి కనుగొనడానికి వీలుగా రాష్ట్రంలోని ముఖ్య నగరాలలోను పట్టణాలలోను పరుగు రైలు రేవు, పెరుస్థలాల సర్వే నిర్వహించాలని ప్రతిపాదించారు.

1965 ఫిబ్రవరి 18 వ. తేదీ నుండి విజయవాడలోను, 8వ. తేదీ నుంచి 15వ. తేదీవరకు వరంగల్లులోను, 19వ. తేదీనుంచి 26వ. తేదీ వరకు కర్నూలులోను వారమురోజుల పాటు కీలక ప్రదేశాల రవాణా సర్వే జరపాలని ప్రతిపాదించారు. నికరమైన సమాచారాన్ని సేకరించడానికి వీలుగా మోటారు బండ్ల యజమానులు, ఈ పనులలోనే బండ్ల యజమానులు చెక్కుపోస్టులపై డ్యూటీలో ఉండే అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేయబడుతున్నది. వివిధ రవాణా సౌకర్యాలలో అభివృద్ధికి సంబంధించిన సూచనలను, ప్రస్తుతము వాటిలోఉన్న లోపాల వివరణకు సంబంధించిన సూచనలను జాతీయమార్గము గా చెక్కుపోస్టులో ఉండే ప్రజాధికారులు అధికారి అఫ్ ఇన్‌చార్జి (ప్రాంతీయ రవాణా సర్వే)లకుగానీ జిల్లా కలెక్టరుకుగానీ, విజయవాడలోని సబ్ కలెక్టరుకుగానీ అందజేయవచ్చు.

పబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్ళిన రాష్ట్ర కళాకారుల బృందంతో కేంద్రరక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్.

## ముఖ్యమంత్రి పర్యటన

ఫిబ్రవరి 14వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తిరుపతి నుండి రాజంపేటకు వెళ్ళి తిరిగి వెళ్తారు. అక్కడ జిల్లాపరిషత్ హైస్కూల్ సెంటరికి పాఠశాలవార్షికోత్సవంలో పాల్గొంటారు తరువాత ఒటిమిట్టలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి శంకుస్థాపన చేస్తారు. తర్వాత కడపలో కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు ద్వితీయ సమావేశానికి ప్రారంభోత్సవం చేసి, కడపలో బహిరంగసభలో ప్రసంగిస్తారు. మర్నాడు చెన్నూరులో వరదరెల్లుతిన్న ప్రాంతాన్ని సందర్శించి, కొన్నివరు గుట్టల్లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భవనానికి, గ్రామీణ వైద్యశిక్షణాలయం భవనానికి, చిన్నచెర్లలో ప్రాథమికఆరోగ్యకేంద్ర భవనానికి ప్రారంభోత్సవాలు చేస్తారు. తర్వాత పులివెందులలో బహిరంగసభలో మాట్లాడి, సిమ్మోటా వెళతారు. వీటికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేస్తారు.

16వ తేదీన కడప జిల్లాలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రభవనానికి ప్రారంభోత్సవము చేసి అదేరోజు రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

ఆర్థిక, పరిశ్రమల శాఖామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి 14వ తేదీన ఏలూరుకు వెళ్ళి అక్కడ సెంట్రల్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొంటారు. తిరిగి వీరు 16న రాజధానికి చేరుకుంటారు.

### శ్రీ చెన్నారెడ్డి

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి 10వ తేదీన విమానంలో ఢిల్లీకి వెళ్ళి అదేరోజు సా॥ 16-0 గం॥ లకు విమానంలో తిరిగి వస్తారు. జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలలో పాల్గొని, 11 నుండి 13వ తేదీ వరకు కేంద్ర మంత్రులతో చర్చలు కొనసాగించి 14వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

### కేంద్ర మంత్రి పర్యటన

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి వనరుల శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఫిబ్రవరి 8వ తేదీన ఉదయం 9-25 గం. లకు విమానంలో ఢిల్లీనుంచి హైదరాబాదుకు చేరుకొని అదేరోజు ఉదయం 11 గం. లకు విమానంలో విజయవాడకు బయలుదేరుతారు. ఫిబ్రవరి 11వ తేదీన సాయంత్రం 4-30 గం. లకు ఆయన రోడ్డు మార్గంగా జగ్గయ్యపేటనుంచి హైదరాబాదుకు తిరిగివచ్చి అదేరోజు రాత్రి 8.05 గం. లకు విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. ఆయన నగరంలోనే వ్యూ అతిథి గృహంలో మకాం చేస్తారు.

### హోం మంత్రి

హోంశాఖా మంత్రి శ్రీ షేర్ అహమద్ అలీఖాన్ ఫిబ్రవరి 8వ తేదీ ఉ॥ 11-00 గంటలకు హైదరాబాదు నుంచి వైజాగ్ కొడంగల్, వర్గి, షాద్‌నగర్‌లను సందర్శిస్తారు. మర్నాడు గద్వాల, కొత్తపల్లిలలో పర్యటిస్తారు. ఫిబ్రవరి 10వ తేదీన జహీరాబాద్, అల్లాదుర్గ, పటాన్‌చెరువు ప్రాంతాలను సందర్శించి రాత్రి 8 గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు.

### పబ్లిక్ అకౌంట్ల కమిటీ

ఫిబ్రవరి 17 వ తేదీ మధ్యాహ్నం 8 గంటలకు, 18 వ తేదీ ఉ॥ 10-30 గం॥ లకు, 19 వ ఉ॥ 10-30 గం॥ లకు హైదరాబాదు, విధాన సభా భవనాలలోని కమిటీగదిలో పబ్లిక్ అకౌంట్ల కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1963 ఆడిట్ వివేచిక 1961-62 సం॥ అప్రోపియేషన్ అకౌంట్లలోగల పరిశ్రమ, ఆర్థిక శాఖలకు సంబంధించిన అంశాలు పరిశీలించడం జరుగుతుంది.

### పబ్లిక్ అకౌంట్ల కమిటీ

ఫిబ్రవరి 20 వ తేదీ ఉ॥ 10-30 గంటలకు హైదరాబాదు, విధాన సభా భవనాలలోని కమిటీ గదిలో, పబ్లిక్ అకౌంట్ల కమిటీ శాసనాలకు ముందరి వివేచనలోని కమిటీ సిఫారసులపై ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను పరిశీలించే నిమిత్తము పబ్లిక్ అకౌంట్ల కమిటీ సమావేశ మౌతుంది.

## మచిలీపట్టణం రేవు

### అభివృద్ధికి అభ్యర్థన

ఇనుపరాయి ఎగుమతిని ఈ రేవు గుండా కొనసాగించాలని తీర్మానం

మచిలీపట్టణం, ఫిబ్ 7

ఏప్రిల్ మొదటితేదీనుండి మచిలీపట్టణం రేవునుండా ఇనుపరాయి ఎగుమతిని అవిచ్ఛేదంగా తీసుకున్న నిర్ణయాన్ని అమలుపరచవలసిందిగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, మెటల్స్ అండ్ మినరల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ కోరబడినవి.

రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన మచిలీపట్టణం పౌరులు సమావేశమై ఈ అభ్యర్థన చేశారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా పార్లమెంటు సభ్యులు ఎ. ఎల్. ఎ. లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. మూడవ పథకంలో ఈ రేవు అభివృద్ధికై ప్రతిపాదించిన రు. 25 లక్షలు ఉపయోగించి తత్ఫలితంగా రేవును అభివృద్ధిపరచాలని ఈ నిమిత్తమై నిల్వఉన్న రు. 10 లక్షల ఖర్చుతో డ్రెడ్జింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని ఈ సమావేశం రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

### పంచాయతీరాజ్ మంత్రి

ఫిబ్రవరి 11వ తేదీన పంచాయతీరాజ్ మంత్రి రాజమండ్రికి బయలుదేరి వెళ్ళి తిరిగి 14వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

### సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశం

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ (1964 - 65) మరుసటి సమావేశము హైదరాబాదు శాసన సభాభవనాల్లోని కమిటీ గదిలో 1965 ఫిబ్రవరి 9, 10, 11 వ తేదీలలో జరుగుతుంది. ఆ సందర్భములో యీ కమిటీ వారు 1959 వ సం॥ పు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టక్రింద జారీచేయబడిన నిబంధనలను, ప్రకటనలను పరిశీలిస్తారు.

## క్రీడారంగం

### అఖిలభారత హార్డుకోర్టుటెన్నిస్ ఫైనల్స్:

## కృష్ణన్‌కు ఛాంపియన్‌షిప్ బలరామ్‌కు జూనియర్స్ టైటిల్

హైదరాబాదు, ఫిబ్ 7

ఆసియా లాన్ టెన్నిస్ ఛాంపియన్, అగ్రశ్రేణి భారతీయ టెన్నిస్ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ అఖిలభారత హార్డుకోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను కూడా సాధించి యీ సంవత్సరం మూడవ టైటిల్‌ను పొందాడు. లోగడ కలకత్తాలో జరిగిన ఆసియా లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలోనూ, ఢిల్లీలో జరిగిన జాతీయ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటులోనూ ఆయన ప్రథముడుగా గెలుపొందిన విషయం పాఠకులకు విదితమే.

నిన్న సాయంత్రము యిన్నాట ఫతేమైదాన్ టెన్నిస్ కోర్టులో జరిగిన పురుషుల ఫైనల్ మ్యాచ్‌లో కృష్ణన్ ఇండియా నెం. 2 సీడెడ్ ముఖర్జీని 6-3, 10-8, 7-5 స్కోరుతో ఓడించారు. నిన్న జరిగిన పురుషుల సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లలో కృష్ణన్ రాజి వెంకటేశన్‌ను 6-2, 6-3 స్కోరుతో ఓడించగా సీడెడ్ ముఖర్జీ విజయ్ నెం. 1 మైక్ సాంగ్‌స్టైన్‌పై 6-3, 8-6, 6-2 స్కోరుతో గెలుపొందాడు.

నిన్న మధ్యాహ్నం జరిగిన జూనియర్స్ సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌లో బలరామ్ స్థానక ఆటగాడు శ్రీ బూనాథ్ మిశ్రాను 6-2, 7-5 స్కోరుతో ఓడించాడు.

లక్ష్మీమహాదేవన్, మహిళల సింగిల్స్ ఫైనల్సులో లీలా పంజాబీని 6-0, 6-2 స్కోరుతో ఓడించింది.

పురుషుల డబుల్స్‌లో రామనాథన్ కృష్ణన్, మైక్ సాంగ్ స్టైర్‌లు, సీడెడ్ ముఖర్జీ, ప్రేమ్‌జిత్‌లాల్‌పై విజయం పొందారు. స్కోరు: 8-6, 6-8, 6-1, 6-8.

బేగంఖాన్, చెర్రీచిట్టిమామాలు మహిళల డబుల్స్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నారు. వీరు లక్ష్మీ మహాదేవన్, బొబ్బిలి కుమార్ రాణిని 6-, 2-6, 7-5 స్కోరుతో ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ పోటీలో రాజి వెంకటేశన్, లక్ష్మీ మహాదేవన్‌లు సీడెడ్ ముఖర్జీ, చెర్రీవకీల్‌పై గెలుపొందారు. స్కోరు: 7-5, 6-1.

జె. మెహతా వైటరన్స్ టిరుదాన్ని సాధించాడు. ఆయన రామారావును 6-8, 6-8 స్కోరుతో ఓడించాడు.

ఈవేళ మ్యాచ్‌లను కేంద్ర ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టంభాస్, విశ్వ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభాధ్యక్షులు శ్రీ బి. విశ్వనాథరెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ మోకల రామచంద్రారెడ్డి పారిశ్రామిక వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ప్రభృతులు తిలకించారు.

## శ్రీ నీలంసంజీవరెడ్డి స్వగ్రామ సందర్శనం

హైదరాబాదు, ఫిబ్ 7

కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనుల శాఖామంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి శనివారంనాడు తమ స్వగ్రామం ఇల్లూరు వెళ్ళారని నిర్ణయించుకున్నారు. ఆయన ఇల్లూరులో రెండురోజుల పాటు ఉంటారు.

కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ వేళ రాత్రి ప్రత్యేక విమానంలో హైదరాబాదు నుంచి బయలుదేరి మద్రాసు వెళతారు. ఫిబ్రవరి 7 ఆదివారం సాయంత్రం మద్రాసునుంచి కారులో నెల్లూరు వెళ్ళి రాత్రికి అక్కడ ఉండి ఆ మరుసటి సోమవారంఉదయము 10 గంటలకు ఆత్మకూరు తాలూకా ఇల్లూరు వెళతారు. రెండురోజుల తర్వాత ఫిబ్రవరి 10 వ తేదీన ఇల్లూరునుంచి అనంతపురం వచ్చి అక్కడ నుంచి హుబ్లీ-మైసూరు హ్యాపీ రులో బెంగుళూరు వెళ్తారు. ఫిబ్రవరి 11, 16 తేదీలమధ్య ఆయన బెంగుళూరు కొన్ని ప్రదేశాలు సందర్శించి ఫిబ్రవరి 15వ తేదీ సాయంత్రం మద్రాసునుంచి విమానంలో ఢిల్లీ వెళతారు.

## విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు ఫిబ్ 7

మహబూబ్‌నగర్ జిల్లా పాలనగరులో రూ. 69,980 ల ఖర్చుతో 8 పరిశ్రమలకు, 7 వ్యవసాయపనులకు 15 గృహావసరాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు మంజూరు చేశారు.



## హైదరాబాద్-ఎ

మంగళవారం ఫిబ్రవరి 9 వ

405.4 మీ (740 కి॥ సైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతము, వార్తలు, కార్యక్రమ వివరణ, 6-40 అం॥వా॥, 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 4-55 సూక్తి ముక్తావళి, 7-0 తె॥వా॥ 7-15వ కీర్తన (భక్తిపాటలు) 7-30 ఎమ్. ఎల్. వసంతకుమారి, 7-45 డి ఆర్. పార్థసారథి; దక్షిణాది వీణ, 8-00 అం॥వా॥, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (12-15 గోదావరి అందాలు; సుగుణ సంగీత్, 12-30) శాస్త్రీయ కార్యక్రమము, 1-00 వరి సాగు (విజయవాడ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1-40 హిందీ-వా॥, 1-55 తె॥వా॥, 2-00 వాతావరణసూచన, గోదావరి అందాలు; సుగుణ గీత్, 2-10 ఉ॥వా॥, 2-20 అమీర్‌ఖాన్, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు నివలె, 7-00 తె॥వా॥, 7-05 హైదరాబాద్ నివలె, 7-54 రేడియో వార్తాజాలిని, 8-00 మీరుకోరిన పాటలు, 8-30 స్వామివివేకానందతీర్థకేళి కృష్ణ 8-45 ఈ మాసపుపాట: వి. వసంత సంగీతంగారు, 9-0 విమాన సూచికలు, 8-55 ప్రస్తుతాంశం, 9-01 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 హైదరాబాద్ నివలె, 10-30 అం॥వా॥, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

## హైదరాబాద్-బి

89.42 మీ (3355 కి॥ సైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసారసమాప్తి.

60.12 మీ (4991 కి॥ సైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వలె. 9-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (714 కి॥ సైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 హైదరాబాదు ఎ వలె, 2-10 వి. బాలసుబ్రమణ్యం భాగవతార్ 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4991 కి॥ సైకిళ్లు)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జానపద గేయాలు, 7-45 హైదరాబాదు ఎ వలె, 8-30 వి. బాలసుబ్రమణ్యం భాగవతార్, 8-45 హైదరాబాద్

## ఒరిస్సాలో మోటారు బండ్లను నడపడానికి పర్మిట్లు

హైదరాబాద్ ఫిబ్ 7

ఒరిస్సా రాష్ట్రంలో మోటారు బండ్లను నడపడానికి జారీచేసే పర్మిట్లపై కౌంటర్ సంతకానికై ఒరిస్సా రాష్ట్ర రవాణా సంస్థకు తామిచ్చేటు చేయడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్‌లోని పబ్లిక్ మోటారు బండ్ల ఆపరేటర్లకు దరఖాస్తులు కోరబడుతున్నవి. కలిగిన ఇ. ఎ. పి. యు. సి. ఎ. పథకాల రెండు ప్రతులలో దరఖాస్తులు పంపాలి. దీనికై ఒక రూపాయి కోర్టు ఫీజు స్టాంపు అతికించాలి పార్టు ఎ పర్మిట్ కూడా అతికించి రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ వారికి 1965 ఫిబ్రవరి 8 వ తేదీలోపు అందునట్లు పంపాలి.

ఒరిస్సా రాష్ట్రం సరిహద్దు వరకు మోటారుబండ్లను నడపడానికి పర్మిట్లు గలవారు సంతకమే దరఖాస్తు పంపాలి. ఒరిస్సా రాష్ట్రంలో మోటారు బండ్లను నడపడానికి కాంట్రాక్టుగా పర్మిట్లు పొందినవారు ఆ పర్మిట్లను కూడా దరఖాస్తులో జతచేయాలి.

ఎ వలె, 9-15 అతుదయ చంద్రాణి కూచిపూడి నృత్యం: ఎస్. లింగమూర్తి, 9.30 పారిజాతాపహరణ వారాయణ శిష్యుల యక్షగాన, 10-30 హైదరాబాద్ ఎ వలె. 10 35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

## విజయవాడ

357.1 మీ (841 కి॥ సైకిళ్లు)

ఉ॥ 6 30 సుప్రభాతము, ప్రసార విశేషాలు, 6-40 అం॥వా॥, 6 45 భక్తిరంజని: నారాయణతీర్థుల తరంగాలు, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా॥, 7- 5 తమిళ గీత కార్యక్రమము, 7 30 చంద్రశేఖర్ వారం గ్రేకర్: సితార్, 8-00 అం॥వా॥, 8-15 ప్రాంతీ, 8 30 ఎల్. విజయలక్ష్మి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 లలితసంగీతం 11.45 ఉన్నత పాఠశాలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 వాద్యబృందాలు, 2-30 శాస్త్రీయ కార్యక్రమము, (హైదరాబాద్ నుండి రిలే), 1- 0 వాతావరణ, 1-30 జానపద. 1-40 హిందీ-వా॥, 1-5 తె॥వా॥, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7- 0 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 ఫిల్మ్ సంగీతం, 7.45 రేడియో వార్తాజాలిని (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఎల్. విజయలక్ష్మి, 8 30 ఉత్తరయుద్ధంలో వీరోచిత గాథలు జానపదులు. 8.45 - తెలుగు సంగీతం. 8.55 ప్రస్తుతాంశం, 9-00 అం॥వా॥, 9-15 రెప్పపాటుగ్గా వార్తలు, 9-25 విమాన సూచికలు, 9-30 వారిజాతాపహరణము యక్షగానం (హైదరాబాద్ నుండి రిలే), 0 8 అం॥వా॥ 10-35 వాతావరణసూచన ప్రసారసమాప్తి, జనగణమన.






## అంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

## టెండర్ నోటీసు

దిగువ సంతకాలు చేసిన వారి కార్యాలయములో ఇవ్వబడిన పనులకు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రముఖ పేపరు నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా రూపాయలలో పని యొక్క విలువ | కంట్రాక్టు స్వరూపం | రూ॥ పాయలలో టెండర్ దరఖాస్తు ఫారం వెల | టెండర్ దరఖాస్తు ఫారం మరియు టెండర్ పత్రాలు అందే తేదీ (వారపు సమయాలు) | టెండర్ దరఖాస్తు ఫారం అందే చివరి తేదీ | టెండర్ దరఖాస్తు ఫారం తెరవబడు తేదీ |
|---|---|---|---|---|---|---|---|
| 1. | రావగు డంపవర్ స్టేషన్-విస్తరణ పనులు బి. స్టేషన్ యూనిట్ 1-62.5 ఎమ్. డబ్ల్యు. సెట్‌కు టర్బో-ఆల్టర్ నేటర్ అండ్ టర్బైన్ హౌస్ అండ్ పిట్ - కేసు పాండేషన్ బూస్ట్ స్టోర్స్ నిర్మాణ పని ఇటుక కాపీ ఆర్. సి. సి. ఫ్రేమ్‌డ్ స్టీల్ స్ట్రక్చర్‌లు కలిగి యున్నది. | 11.00 | తె-2 | 27,510/- | 76.50 | 12 వెలలు |

1. టెండర్లు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయములో నం. 5-9-269 కింగ్‌కోఠిరోడ్, హైదరాబాద్-1 నందు 16-8-1965 మధ్యాహ్నం 15-0 గం॥ తీసుకొని అట్టి వాటిని అదేరోజు సా॥ 16-0 గం॥ దగువ సంతకం చేసినవారికే కాని లేక ప్రతినిధులకే కాని హాజరయిన టెండర్ దారులు లేక అనుమతి పొందిన వారి సమక్షంలో తెరువబడును.
2. టెండర్ డాక్యుమెంట్లు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి 9-8-1965 నుండి ఆఫీసు వేళలో దరఖాస్తుపై పొందవచ్చును.
3. ఉద్యోగం గల టెండరుదారులపైన పేర్కొనబడిన టెండర్ షెడ్యూల్ ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి బ్రాంచి చలాన్‌ను దరఖాస్తుతో జతపరచి ఎంప్లాయిమెంట్ శాఖలోని టెండర్ డాక్యుమెంట్లు పొందవచ్చును.
4. ఒకసారి చెల్లించిన టెండర్ స్పెసిఫికేషన్ ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.
5. టెండర్ ఫారములు రిజిస్టర్డు పోస్టుద్వారా కోరదలచేయెడల టెండర్ ఖరీదుకు అదనముగా రు 2/- మణియార్డరుద్వారా పంపి పొందవచ్చును.
6. పైన పేర్కొన్న ప్రకారం కోరబడిన డిపాజిట్ పైకం ఎర్నెస్టు మనీ డిపాజిట్ రూపురూపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపరింటెండింగ్ ఇంజనీర్ రామగుండం థర్మల్ స్కీమ్ రామగుండం, కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ పేర చెల్లించవలెను.

సం॥ కె. వి. శ్రీనివాసరావు

చీఫ్ ఇంజనీర్ (సివిల్)

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్, హైదరాబాద్-(ఆం॥ప్ర॥)

నేటి రాత్రి
లైట్ అండ్ షేడ్స్ సమర్పించు:
జహాఁ ఆరా
(ఈస్టుమన్‌కలర్)




తా॥ పృథ్వీరాజ్, మాలాసిన్హా, భారత్ భూషన్, శుభకళ, ఓమ్‌ప్రకాశ్, మీనా ముమ్‌తాజ్.

రాయల్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్
ఆటలు 3-15, 6-15, 9-30
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

మరియు సెలెక్టు-బోలారం
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్ - వరంగల్

10వ దిగ్విజయ సంయుక్త వారం!
మాధవీ పిక్చర్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు
సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:

4వ దిగ్విజయ సంయుక్త వారం!
శ్రీ వాణి ఫిల్మ్స్ వారి:
నాదీ ఆడజన్మే
నిర్మాత: ఎస్. వి. రంగారావు
తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు.

కమల్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30
మరియు రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.
—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

4వ సంయుక్త వారం
విజయలక్ష్మి పిక్చర్స్
విజయసింహ
నిర్మాత సుందర్‌లాల్ నహాటా - డూండీ. దర్శకత్వం: బి. విఠలాచార్య
తా: శాంతారావు, రాజశ్రీ, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి.
జమ్‌ఖుద్ ఏర్‌కండిషన్, హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.
మరియు మార్కండేయ-వరంగల్. ప్రభాత్-నిజామాబాద్


Edited Printed and Published by N. Naroham Reddy, M. A for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad - (A P)

# కైరాన్ ప్రభృతులను చంపిన నిందితుల అన్వేషణకు ప్రభుత్వంచే తీవ్రచర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ప్రతాప్‌సింగ్ కైరాన్ హత్యను గురించిన తొలివార్త, ఒక స్థానికవర్తకుని ద్వారా దేశీయాంగ శాఖామంత్రి శ్రీ నందా గృహంలో తెలిసింది. ఈ వర్తకుడు అంబాలా నుండి ఢిల్లీకి తిరిగి వచ్చియుండిరి.

ఆ సమయాన, శ్రీ నందా బరోడాలో ఉండటంవల్ల ఈ వార్త దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ యల్. పి. సింగ్‌కు తెలియపరుచుటం జరిగింది.

వెంటనే ప్రమాద సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళి దర్యాప్తు జరుపవలసినదిగా శ్రీ సింగ్ పి. ఐ. డి. ఉన్నతోద్యోగులను ఆదేశించారు.

దోషులను అన్వేషించడములో అవసరమైన సహాయ మందుటనీ, పంజాబ్ పోలీసుకు సమకూర్చవలసిందిగా ఢిల్లీ డి. ఐ. జి. ని కూడా శ్రీ సింగ్ ఆదేశించారు.

ఈ దుస్సంఘటన గురించి తక్షణమే 'వైర్లెస్' ద్వారా దేశీయాంగ శాఖామంత్రి శ్రీ నందాకు తెలుపబడింది.

కాలిన తుపాకీ గుండ్లను పరిశీలించి అవి పరకమైన ఆయుధాల నుండి ఉపయోగించబడినవి ధృవపరిచే శాస్త్రజ్ఞులనుకూడా వెంటనే కలకత్తానుండి ప్రత్యేక విమానంలో బయల్దేరి పంజాబ్ వెళ్ళి పోలీసు అధికారులకు సహాయపడవలసినదిగా హోం శాఖ కార్యదర్శి ఆదేశించారు.

## "నీచమయిన చర్య": శ్రీ మొరార్జీ ప్రకటన

భారత రాజధాని నగరానికి కేవలం 20 మైళ్ళదూరంలోనే ముందుగా పన్నాగం పన్ని శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌ను నీచాతినీచంగా హత్య చేశారన్న వార్త తమకు విభ్రమను కలిగించినదని కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

"దేశానికి, తన రాష్ట్రానికి సేవ చేయటకు కైరాన్ అవలంభించిన కొన్ని పద్ధతులు నాకు నచ్చనప్పటికీ, అతడు నాకు తెలిసిన ముఖ్యమంత్రులలో చెప్పదగ్గ సమర్థుడు, దక్షుడని భావించి కలిగిఉన్నాను" అని శ్రీ దేశాయ్ అన్నారు. "దేశానికి, భారత జాతీయ కాంగ్రెస్‌కు, దాని నాయకుడు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూకు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ విశ్వాసపాత్రత నిస్సందేహముగా, శంకించనిలుపలేనిది. దాన్‌కమిషన్ నివేదిక ఫలితంగా, శ్రీ కైరాన్ పదవి నుండి వైదొలగినప్పటికీ పగ సాధించాలిసన్నట్టు రాక్షసులు అతని వెంట పడ్డారు" అంటువలన బహుశా అతనిని లౌకికంగా కూడా దేశములో ఉండనియకుండా చేసేందుకే అతని శత్రువులు యీహత్యకు పాల్పడి ఉంటారు.

ఒకవేళ ఈహత్యే, విదేశీయులవల్ల ఉత్పన్నమయిన కలుషిత వాతావరణంలో జరిగినట్టయితే పిన్న దేశమన ప్రజాస్వామ్యం భవిష్యత్తు గురించి మనమెంతో ఆందోళన పడాలి" అని శ్రీ మొరార్జీ దేశాయ్ తమ ప్రకటనలో పేర్కొనారు.

## శ్రీమతి ఇందిరాగాంధీ ప్రగాఢ సంతాపం

లండన్, ఫిబ్రవరి 7

పంజాబు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ హత్యవార్త తమ హృదయాన్ని కలిచి వేసినదని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగు శాఖామంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు. "కైరాన్ బలగాలి, శక్తివంతుడయిన ముఖ్యమంత్రి పంజాబు రాష్ట్రం పారిశ్రామిక రంగంలోను, యితర రంగాలలోను అభివృద్ధి సాధించడానికి శ్రీ కైరానే కారకుడు.

"కైరాను రాక్రమణ జరిపిన తక్షణమే పంజాబ్ రాష్ట్రాన్ని ఒక క్రమపద్ధతిలో పెట్టి ప్రజలలో పెల్లుబికిన దేశాభిమాన ఉత్సాహాన్ని తగు విధముగా వినియోగించిన ధీరశాలి శ్రీ కైరాన్" అని ఆమె అన్నారు.

ఒకరు, తమకు శత్రువులయిన వారి యెడల ఈ రకంగా ప్రవర్తించడం, అది- హింసను నిరసించే భారతదేశములో- ఘోరాతిఘోరమయినదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు

బ్రిటిష్ సాంస్కృతిక కళల శాఖామంత్రిణి మిస్ జెన్నెట్‌తో శ్రీమతి ఇందిరాగాంధి నిన్న విచారగించారు. శ్రీమతి ఇందిర అట్టావా నుండి ఉదయమే యిక్కడకు వచ్చియుండిరి.

ఫిబ్రవరి 9వ తేదిన ప్రారంభించబడనున్న స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ స్మారక ప్రదర్శన ప్రారంభోత్సవానికి హాజరయేందుకు శ్రీమతి ఇందిరాగాంధీ సోమవారం ఉదయమే ఇక్కడినుండి మాస్కోకు బయల్దేరుతున్నారు

ఇండో-సోవియట్ సాంస్కృతిక ఒప్పందం దశమవార్షికోత్సవ సందర్భములో రష్యా ప్రభుత్వం ఈ ప్రదర్శనను యేర్పాటు చేస్తున్నది.

## పాల మంచీ చెడులను నిర్ణయించే కొత్త పద్ధతి

లండన్, ఫిబ్రవరి 7

వాసన చూచి పాలు మంచివవునో కాదో నిర్ణయించే నైపుణ్యాన్ని అధిగమించగల పరికరం ఇటీవలి వరకూ తయారుకాలేదు. కానీ ఇప్పుడో పద్ధతి రూపొందినది, రసాయన పరిశ్రమలలో ఇప్పటికే ఇది వాడుకలో ఉన్నది పాల ఫ్యాక్టరీలలో త్వరలో అమలులోకి వచ్చేఅవకాశం ఉన్నది. 'గాస్-లిక్విడ్ క్రోమటోగ్రఫీ' సూత్రం ఉపయోగిస్తారు. ఈపద్ధతిలో త్వరగా ఇగిరిపోయే పదార్థాల మిశ్రమంలన్నింటి పరీక్షకూ ఉపయోగించవచ్చు. ఈ పద్ధతిని చాలా తేలికపద్ధతి.

### పరీక్షా పద్ధతి

పరీక్ష చేయవలసిన మిశ్రమాన్ని ఒకరకం వాయువు సన్నటి గొట్టములోకి తీసుకువెళుతుంది. అక్కడ నెమ్మది నెమ్మదిగా మిశ్రమములోని పదార్థాలు విడివిడిగా ఒకరకం ప్రవాహాన్ని తాగుతవి. డిటెక్టర్ ద్వారా బయటికి వస్తవి, ఆయా పదార్థాలను విడివిడిగా నమోదుచేస్తుంది క్రోమటోగ్రామ్.

ఆదిలో ఈ పద్ధతిని డా॥ ఎ. జి. పి. మార్టిన్, డా॥ ఎ. టి. జేమ్స్ అనే ఇద్దరు బ్రిటిష్ శాస్త్రవేత్తలు రూపొందించినారు. ఆ తరువాత అంతర్జాతీయ పద్ధతి అయినది. ఆహారపదార్థాల పరీక్షకు ఉపయోగిస్తున్నారు. ఈపద్ధతిని.

### ఫలితాలు

బాక్టీరియా కారణంగా పాలు పులిసినప్పుడు అందులో ప్రధానంగా ఉండే క్షీరద్రావకం అవిరిగామారదు కానీ ఇగిరిపోయే రసాయనాల అణువులు ఏర్పడుతవి. అప్పుడే పితికిన పాలలోకూడా ఇవి కొన్ని ఉంటవి. పులిసినపాలలో ఎక్కువగా ఉంటవి. పెద్దవిగా ఉంటవి.

కాబట్టి మంచిపాలలోని ఈ 'అణువులకూ' పులిసిన పాలలోని అణువులకూ వ్యత్యాసం క్రోమటోగ్రామ్‌లో సులభముగా తెలుస్తుంది. పాలు ఎంత కాలమైనదికూడా తెలుస్తుంది.

## బియ్యం రవాణాపై నిర్బంధాల సడలింపు

రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 7

రాష్ట్రములో ఉప్పుడు బియ్యము రవాణాపై ఎట్టి నిర్బంధమూ ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల, వాణిజ్య మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. రామాచార్ నిన్న కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యమునకు సమర్పించిన సుదీర్ఘమైన నివేదికలో విజ్ఞప్తి చేశారు.

అసమ అసములైన, అమలు పరచబడాలని ఉత్తర్వులు జారీచేయబడుటవలన వాణిజ్య వర్గాలు ప్రభుత్వానికి ఆహార ధాన్యాల సరఫరా, ధరల విషయమై ఇవ్వదలచిన సహకారము కష్టసాధ్యమవుతున్నదని, హైదరాబాదులో చక్కెర వర్తకులు సంఘముగా నేర్పడి చక్కెర వ్యాపారాన్ని క్రమబద్ధమైన ధోరణిలో సాగించుచుండగా, కారణాలేవీ లేకుండానే ఉన్నట్లుండి ఈ వ్యాపారము ఒక టోకు సహకార సంఘానికి అప్పచెప్పబడిందని, దీనివలన చాల కాలముగా టోకు వ్యాపారము చేస్తున్న వ్యక్తులు తీవ్రనిరాశా నిరాశలోపడ్డారని ఈ నివేదికలో తెలుపబడినది,

ఆహార మండలాలు అతిశీఘ్ర రూపతో ఏ ప్రాంతానికి ఇబ్బందులు కలుగకుండా నిర్ణయించబడాలని, ఆహార ధాన్యాల క్రమబద్ధమైన సరఫరాకు సక్రమమైన ఏర్పాటులు జరిగినతరువాతనే ఈ మండలాలు స్థిరీకరించబడాలని ఆయన సూచించారు.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో బియ్యానికి ఒకే గరిష్ఠధర నిర్ణయించబడినందు వలన వ్యాపారస్తుడు ధాన్యాన్ని ఒకచోట కొని, మరొకచోటకు కొనిపోయి, అక్కడ అదే ధరకు అమ్మడము అసాధ్యముగా పరిణమించిందని, దీనివలన బియ్యపు వ్యాపారము స్తంభించిపోగలదని ఆయన తెలిపారు.

ప్రభుత్వము ధాన్యము కొన్నప్పుడు ధనము చెల్లించే విషయములో ధాన్యము కేంద్ర స్థానానికి చేర్చబడగానే వర్తకునికి ఎక్స్ ఛేంజి బిల్లు రూపములో రసీదునిచ్చే విధానాన్ని రూపొందించాలని, చెల్లింపు ఆలస్యమయినపుడు తగు మారకము వడ్డీ చెల్లించాలని శ్రీ రామాచార్ తమ నివేదికలో అభ్యర్థించారు

ప్రభుత్వపు ఉత్తర్వులకింద ధాన్యపు కొనుగోలుకు భిన్నముగా ప్రభుత్వ వ్యాపార సంస్థకు జరుగు అమ్మకము ప్రత్యేకమయిన వ్యాపారముగా రాష్ట్ర, జిల్లా రాష్ట్ర అమ్మకపు పన్ను నిమిత్తము విభజీకరించబడాలని, దానివలన వ్యాపారస్తులు తమ బిల్లులను పరిశీలించి తయారు చేయగలరని ఆయన సూచించారు.

ప్రభుత్వము క్రొత్త బియ్యము కొనుగోలుచేసేటప్పుడు దానిలో తేమ భాగము ఎక్కువగా ఉన్నదంటూ క్రొత్త బియ్యము సరఫరా చేస్తున్న మరయజమానులను తప్పు పట్టున్నదని, కాని క్రొత్త బియ్యములో తేమ అధికముగా ఉండడము సహజమని, కృత్రిమంగా వేడిచేసి ఈ తేమ తగ్గించిన బియ్యము పొడగునని, సహజమయిన ధోరణిలో బియ్యము పాతపడిన కొలది ఈ తేమ తగ్గిపోవునని ఈ నివేదికలో వివరించారు.

వివిధ ప్రాంతాలలోనున్న వ్యాపార ధోరణులను, పరిస్థితులనుబట్టి న్యాయమైన పద్ధతిపై ధరలు నిర్ణయించాలని అప్పుడే కంట్రోలు వ్యతిరేకముగా నున్న అభిప్రాయాలు సమసిపోగలవని శ్రీ రామాచార్ ప్రభుత్వాన్ని అర్థించారు.

## దానశీలుర కొరతకు పన్నులు కారణం

మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ప్రజా ఉపయోగ కార్యకలాపాలకు విరివిగా విరాళాలు ఇచ్చేదాతలు మునుపటివలె ఈ రోజులలో ముందుకు రావటము లేదని, బహుశా యిది పాతకముగా. వారు ఇప్పుడు చెల్లించవలసి వస్తున్న వివిధ పన్నుల వల్ల కూడ కావచ్చునని కార్మిక రవాణా శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి వక్కాణించారు.

వైశ్యహాస్టల్ భూభాగాల భవన శంకుస్థాపన ఉత్సవములో ప్రసంగిస్తూ మంత్రి ఈ విషయం పేర్కొన్నారు. యిటువంటి నిర్మాణాలకు పూర్వ హైదరాబాదు రాష్ట్రములో ఎందరో దాతలు విరాళములతో ముందుకు వచ్చారనీ యిప్పుడు అలాంటిది కొరవైనదని మంత్రిఅన్నారు.

ఈ భవన నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళం యిచ్చిన రావు సాహెబ్, సి. వి. కె. దుర్వాసులను ఆయన అభినందించారు, భవనాలకు దాతయే శంకుస్థాపన చేశారు.

హాస్టల్ నిర్వాహకవర్గ కార్యదర్శి శ్రీ జూలూరు వీరేశలింగం గుప్త హాస్టల్ కార్యకలాపాల నివేదికను సమర్పించారు.

## యస్.పి; పి.యస్.పి. పునర్ విధానానికి శ్రీ జోషి విజ్ఞప్తి

పూనా, ఫిబ్రవరి 7

సోషలిస్టు పార్టీల ఐక్యతకు కృషి సాగిస్తూ, సంయుక్త సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీలు తిరిగి విలీనం కావడానికి దోహదపడాలని తమపార్టీ సభ్యులకు సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. యమ్. జోషి విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ దేశంలోని సోషలిస్టు, ప్రజాస్వామికశక్తుల ఐక్యము ప్రస్తుత పరిస్థితులలో అత్యంతావసరమని, సంయుక్త సోషలిస్టుపార్టీ అటువంటి పాత్రను సాధించగలశక్తి కలిగియున్నదని తాము భావిస్తున్నామని, ప్రస్తుతము తమ నుండి విడిపోయిన వారు తిరిగి తమతో కలిసిపోగలరన్న విశ్వాసము తమకు గలదని శ్రీ జోషి పొక్కిచెప్పారు.

దేశంలో సమర్థవంతమైన ప్రతిపక్షము అవసరమని, దేశంలో సోషలిజము నిజంగా రావాలంటే ఒకే ఆశయాలుకల పక్షాలన్ని కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.

### ఉత్తర భారతీయులకు సూచన

హిందీ భాషా ప్రాంతాల నుండి అఖిల భారత సర్వీసులలో ప్రవేశించువారు దక్షిణ భారతీయ భాషలలో ఒకదానిని నేర్చుకొనియుండాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. యమ్. జోషి నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో హిందీపై తన అభిప్రాయాలను వెలుబుచ్చుతూ సూచించారు.

ఇటువంటి విధమయిన సృజనాత్మకమైన పరిష్కారమార్గాల వలన భిన్నత నేతనే దేశంలో అందరికీ తాము హిందీ అమోదించబడగలదనీ, హిందీ సామాన్యవాదం వ్యాపించకుండా ఉండేదుకై ఉత్తర భారతీయులు దక్షిణ భారతీయ భాషలను నేర్చుకోవాలనీ, ఎల్లకాలమువరకు ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగలేదని, హిందీభాష దేశంలో సామాన్య అధికార భాషగా తెలామణి కాకతప్పదని, కాని ఇరులను నొప్పించకుండా ఈ పరిణామము సాధించాలని ఆయన స్పష్టీకరించారు.

## ఉత్పత్తి పెరుగుదలకు పారిశ్రామిక రంగంలో శాంతి అవసరం

—శ్రీ చాగ్లా అభిప్రాయం

బెంగుళూర్, ఫిబ్ర 7

దేశంలో ఉత్పత్తులు పెరగాలంటే పారిశ్రామిక రంగములో సుస్థిరమైన శాంతి అత్యవసరమని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా మొన్న రాత్రి యిక్కడ క్వీన్సియర్ కార్మిక సంఘాలవారు, సంక్షేమ విద్యా సంస్థ స్వర్ణోత్సవములో పాల్గొనవలసిందిగా కోరారు.

అధికోత్పత్తులు సాధించటానికి కావలసిన పథకాలను రెండోప్రణాళికలో చేర్చడము యజమానులు, కార్మికుల దేశాభిమాన పూరిత విధ్యుక్త ధర్మమని, కార్మిక వివాదములో యెల్లప్పుడూ సంప్రతింపుల ద్వారా పరిష్కారానికయి ప్రయత్నించాలని. తీర్పు ద్వారా పరిష్కరిస్తే అన్ని తృప్తి కలిగిస్తూనే వుంటాయని శ్రీ చాగ్లా చెప్పారు.

## గుజరాత్‌కు జాతీయ హాకీ ఛాంపియన్ షిప్

మధ్యభారత్ మహిళలకు ప్రథమ స్థానం

హైదరాబాదు, ఫిబ్రవరి 7

గత వారంగు రోజులుగా ఇక్కడ ఫతేమైదాన్ స్టేడియంలో జరుగుతున్న ఆరవ జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు నిన్నరాత్రి బహుమాన ప్రదానం జరగడముతో సమాప్తమయినవి. పురుషుల విభాగంలో గుజరాత్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకోగా మహిళల విభాగంలో మధ్యభారత్ ప్రథమ స్థానం పొందింది.

నిన్న సాయంత్రం మొదట మహిళల ఫయినల్ మ్యాచ్ మధ్యభారత్, గుజరాత్ జట్లకుమధ్య జరిగింది. మధ్యభారత్ 16 పాయింట్లు పొందగా గుజరాత్ 10పాయింట్లుతెచ్చుకున్నది.

పురుషుల ఫయినల్సులో గుజరాత్ మహారాష్ట్రను ఆరు పాయింట్ల ఆధిక్యతతో ఓడించింది. గుజరాత్ 14 పాయింట్లు పొందించగా మహారాష్ట్ర 8 పాయింట్లు పొందింది.

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షుడు శ్రీ వాసుదేవ నాయక్ విజేతలకు కప్పులు అందజేశారు. అఖిల భారత కోకో సమాఖ్య సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. పి. త్రిపాఠి స్వాగతం చెప్పారు. బహుమాన ప్రదాన కార్యక్రమానికి ముందు వివిధ జట్ల ఆటగాళ్ళు, పోలీసు బ్యాండు బృందం కవాతుగా, గౌరవవందన సమర్పించారు. కార్యక్రమాన తరువాత బ్యాండు బృందం జాతీయ గీతాన్ని ఆలాపించింది. ఆటల ప్రారంభములో వివిధ జట్లను శాసనసభాధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ వాసుదేవనాయక్‌లకు పరిచయం చేశారు.

ట్రిటన్‌లో తయారైన బ్రహ్మాండమైన క్రేయులర్ క్రేన్. దీని బరువు 25 టన్నులు. దీనికి 9చక్రాలు ఉన్నాయి. భారీ సరుకుల రవాణాకు ఉపయుక్తమైన శకటం ఇది.

## ప్లాస్టిక్ గొట్టాలకు కక్కులు కొట్టు యంత్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ప్లాస్టిక్ గొట్టాలను అవసరమైన చోట్ల బిగించడానికిగాను వాని చివరలకు రకరకాలుగా కక్కులు కొట్టడం అవసరం ఇందుకు అనువైన ఒక యంత్రాన్ని హాలెండులోని ఒక ఇంజనీరింగ్ కంపెనీవారు కొత్తరకపు యంత్రాన్ని తయారు చేశారు. దీనికి ఒక క్లాంప్, వేగంగా తిరిగే పరికరం హోల్డింగ్. రెండు కత్తెరలు వుంటాయి. ప్లాస్టిక్ గొట్టాన్ని దీనిమీద బిగించి అవసరమైన రీతిని దానిని పదును చేయవచ్చు. గంట్లు కొట్టవచ్చు, ఈ యంత్రాలలో రెండు రకాలు వున్నాయి గొట్టాల సైజులను బట్టి వీనిని వాడవచ్చు విద్యుత్ మోటారుతో దీనిని నడపవచ్చు ఒక లెంపీమీద, అవసరమైన చోట్ల బిగించి ఉపయోగించుకొనే ఏర్పాట్లు కూడా వున్నాయి.

## వెల్డింగు కేబుల్సుకు కప్లింగు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

కేబుల్సును వెల్డింగ్ చేయడానికి అనువుగా కొత్తరకం కప్లింగ్‌ను ఒక డచ్ కంపెనీవారు కనుగొన్నారు. యంత్రాల అవసరంలేకుండా మామూలు కార్మికులు కూడా వేళలలో దీనిని బిగించవచ్చు. ఈ కప్లింగ్‌లో అరువయిన రెండు రాగి భాగాలు వుంటాయి. ఇవి ఒక దానిలో ఒకటి అతుక్కుపోగల విధంగా కొనలు తీరి వుంటాయి పై విభాగం ఇంగ్లీషు "టి" ఆకారంలో వుంటుంది. అది అతుక్కునడానికి అనువయిన పలకగా కింద భాగంవుంటుంది. వీనిని బిగించిన తర్వాత రబ్బరు ఇనుము లేటింగ్ స్లిప్స్‌తో దీనిని బిగించి. విద్యుత్ ప్రవాహానికి అనువైన ఏర్పాట్లు చేస్తారు.

## తంతి, తపాలాశాఖ ఉన్నతోద్యోగి నిర్బంధ రిటైర్మెంటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఆర్. ఎమ్ ఎస్. పోస్టాఫీసులో డెప్యూటీ సూపరింటెండెంటుగా పని చేస్తున్న తంతి, తపాలాశాఖ శాఖాధికారి ఆఫీసరును ప్రభుత్వము నిబంధనలకు విరుద్ధంగా అప్పులుచెయ్యడం మూలముగా నిర్బంధంగా ఉద్యోగం నుంచి విరమింప చెయ్యడము జరిగింది. మరికొన్ని ఇతర అంశాలతో పాటు భారీ అప్పులమూలముగా అయనతప్పులు చేస్తున్నాడని, ఆయన విషయమయి నిర్దేహి పబడిన దర్యాప్తు సందర్భంగా ఆయన అందచేసిన వివేదికలో కొన్ని అప్పుల విషయం వ్రాయనట్లు కనుగొనబడి దనీ ఆయనపై నేరం ఆరోపించడం జరిగింది.

## చెవిటి పిల్లలకు నెదర్లాండ్స్‌లో ఆధునిక వసతులు

విద్యాబోధనకు ప్రత్యేక కృషి

విల్లలలో చెవిటి వారికి, మూటనరిగా వినపడని వారికి విద్యాబోధనకు నెదర్లాండ్సులో అందుబాటులోవున్న 19 పాఠశాలలలోను ఒకటి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దీనిపేరు రాట్‌సూర్డు స్కూలు. రాట్‌సూర్డు అంటే రాక్‌లాండ్ అని అర్థం, ఇది ఫ్రెంచ్‌లో వుంది. ఇక్కడ దేశీయంగా కనుగొన్న ఎలాక్ట్రోమేగ్నాటిక్ పరికరాలు వున్నాయి. వీని వినియోగపద్ధతిని గ్రహించడానికిగాను వివిధదేశాల వైద్యపరిశోధకులు, బోధకులు ఇక్కడకు వస్తారు.

ఇక్కడ నాలుగు మొదలు పద్దెనిమిది సంవత్సరాలలోపు వయస్సుగల విద్యార్థులు 180 మంది తమకుగల లోపాన్ని పరిరించుకొనడానికి ప్రయత్నిస్తూ వుంటారు. అందుకు తగిన సహాయం వారికి ఇక్కడ పూర్తిగా వుంది. ఇద్దరు థెరాపిస్టులు, ఒక సైకాలజిస్టు, ఒక సైద్యుడు, ఒక ఆడియోలజిస్టు కలిసి ఒక బృందంగా ఏర్పడి వీరికి అండగా వుంటారు. విద్యార్థుల విజయానికి తర్ఫీదు చేస్తారు.

### తరంగ సంచలన సూత్రం ప్రయోగం

రాట్‌సూర్డు పాఠశాలలో అనుసరించే పద్ధతికి ప్రాతిపదిక "తరంగ సంచలన సూత్రం" దీనిని పెక్కు సంవత్సరాలు సెయింట్ మిచెల్ సొసైటీ స్కూలులోని మూగ-చెవిటి పిల్లలకు వినియోగించారు. సంగీత తరంగాలకు ఈ పిల్లలు చలించి, చురుకుగా వ్యవహరిస్తారు. మాటనరిగా వినపడనిపిల్లల మీద ఈ పద్ధతి ఉపకరించి, ఫలితాలను ఇచ్చిన దున, ఈ సూత్రాన్ని ప్రాతిపదికగా తీసుకొని ఫిలిప్స్ కంపెనీవారు, ఫ్రెంచ్ విశ్వవిద్యాలయ ప్రసిద్ధ శాస్త్రాచార్యుని సహకారంతో ఎలాక్ట్రోమేగ్నాటిక్ పరికరాన్ని తయారుచేశారు. దీనివల్ల చెవిటి పిల్లలు మామూలుగా వినగలుగుతున్నారు.

ఈ ఎలాక్ట్రోమాగ్నెటిక్ పరికరంలోని సాంకేతిక వివరాలు తెలిపితే కుంటుపడతాయి. సంగ్రహంగా చెప్పాలంటే దీని వివరం ఇది. ధ్వని తరంగాలను మాగ్నెటిక్ తరంగాలుగా మార్పు చేయడం ఇందులో ప్రధానాంశం. ప్రతి చెవిటి పిల్లవానికి అతను కూర్చొనే కుర్చీ క్రింద ఈ పరికరాన్ని అమరుస్తారు, దీనిద్వారా విద్యార్థి-ఉపాధ్యాయుడు మాట్లాడుకొనే వీలు కలుగుతుంది. ఎలక్ట్రిక్ హస్తాలను గడిపైకప్పులో అమర్చిన దున ఉపాధ్యాయుడు-విద్యార్థికూడా మైక్రోఫోనులు పెట్టుకొని, పరస్పరం సంభాషించుకుంటారు. ఇది ఇతర విద్యార్థులు కూడా వినగలుగుతారు.

## భిలీవిమానప్రమాదంలో 87 మంది మృతి

కాంటియాగో, ఫిబ్రవరి 7

ఇక్కడికి మార్పున సుమారు 80 కిలోమీటర్ల దూరంలో భిలీ విమాన సంస్థకు చెందిన విమాన మొకటి ఆకస్మికంగా ప్రేలిపోయి, ధ్వంసమైనది. ఈ విమానంలో 80 మంది ప్రయాణీకులు, ఏడుగురు వైమానిక సిబ్బంది ఉన్నారు. బహుశా వీరిలో ఎవరూ బతికి బయటపడి ఉండరని ఈ విమాన సంస్థ వారు భావిస్తున్నట్టు ఒక అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

## రాజమహేంద్ర పాక్ పర్యటన వార్తపై ఖాట్మండుఆశ్చర్యం

ఖాట్మండూ, ఫిబ్ర 7

ఈనెలలో మహేంద్ర రాజు పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నారని నేపాల్ ప్రభుత్వానికి తెలియదని విదితమయినది. పర్యటనవార్త కరాచీ నుండి వెలువడింది. ఈ వార్త తమకు విస్మయాన్ని కలుగజేసినదని నేపాల్ ప్రభుత్వ విదేశాంగ శాఖ ప్రతినిధులకరు నేడిక్కడ వ్యాఖ్యానించారు.

## నగరంలో నేడు

చిన్నపిల్లల విద్యాభివృద్ధి సంఘం సభ్యులు నేటి సాయంత్రం 6 గంటలకు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో స్థానిక వసతిగృహ విలేఖరులగోష్ఠిలో పాల్గొంటారు.


14వ సంయుక్త వారం!
రామదాసు
బసంత్ రాజేశ్వర్
ఆటలు: 1-00, 6-00, 9-00

16వ వారం!
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)
తా॥ రాజశ్రీ, శాంతారాం, తరుణ్‌కుమార్, భారతి, సురేంద్ర, కె. దాట్.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

11-2-65 (గురువారం) ఉ॥ 11-30కు గొప్ప విడుదల
ముద్దుబిడ్డ, తుడు-తోడు, అత్తా ఒకింటికోడలేవంటి ఉజ్జ్వల సాంఘిక చిత్రాలను అందజేసిన సమర్థుడైన శ్రీ తిలక్ దర్శకత్వాన తయారైన పరమ మనోహరాకర్షణ అనుపమాన చిత్రం:
అనుపమ చిత్రం:
ఉయ్యాల జంపాల
నిర్మాత-దర్శకుడు: తిలక్. సంగీతం: పెండ్యాల.
తా॥ జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, తమణారెడ్డి, సూర్యకాంతం, చలం, కుటుంబరావు, ప్రభాకర్ రెడ్డి.

జమ్‌ఖుద్ ఏర్‌కండిషన్డు, హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్
గురువారంనుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు
ఉ॥ 11-30, 2-45, 6-15, 9-30
మరియు శ్రీనివాస్—వరంగల్.
—పూర్ణా రిలీజ్.